

www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి | ఆదివారం 25 ఏప్రిల్ 2021 సంపుటి : 02 | సంచిక : 286 పేజీలు : 4 | వెల : రూ 3-00

### మందమర్రి లో స్వచ్ఛందంగా ఆలయాల మూసివేత

మంచిర్యాల కరోనా మహమ్మారి విజృంభిస్తున్న తరుణంలో మంచిర్యాల జిల్లా మందమర్రి లోని ఆలయాలు స్వచ్ఛందంగా మూసివేయాలని స్థానిక అర్చకులు నిర్ణయం తీసుకున్నారు...ఈ సందర్భంగా అర్చక సంఘం నాయకులు గోవర్ధనగిరి అనంత చారి సోనాల్ శర్మ మాట్లాడుతూ కరోనా తీవ్రతను తగ్గించే ప్రయత్నంలో భాగంగా ప్రజా శ్రేయస్సు తమ వంతు బాధ్యతగా స్థానిక ఆలయాలను స్వచ్ఛందంగా మూసివేయాలని అన్ని ఆలయ కమిటీ లకు తెలియపరిచినటు ఆయన తెలిపారు భక్తులకు ప్రవేశం లేకుండా కేవలం అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించుకునే ల చర్యలు చేపట్టినట్టు వారు తెలిపారు అలానే పట్టణంలోని అన్ని ఆలయాల వద్దకు వెళ్లి కమిటీ వారికి ఇట్టి విషయంపై అవగాహన కల్పించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో నరసింహాచారి వెంకటాచార్యులు జగదీష్ శిఖర్ చార్యులు తోపాటు పట్టణ అర్చకులు పాల్గొన్నారు..

## స్థానిక సంస్థల బలోపేతం ద్వారానే గ్రామస్వరాజ్యం

- సీఎం వైయస్ జగన్ దార్శనికత వల్లే పంచాయతీల్లో ఉత్తమ ఫలితాలు
- సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అత్యుత్తమ సేవలు
- రాష్ట్ర స్థాయి రెండో ఈ గవర్నెన్స్ పురస్కారానికి ఇది నిదర్శనం
- సీఎం విజన్ వల్లే జాతీయ స్థాయిలో 17 అవార్డులు
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి






అమరావతి ( విభారె) :స్థానిక సంస్థలను బలోపేతం చేయాలి. ప్రజలకు సచివాలయ వ్యవస్థ ద్వారా పాలనను మరింత చేరువ చేయాలన్న సీఎం వైయస్ జగన్ దార్శనికతకు నిదర్శనంగా ఈ రోజు జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రానికి 17 పురస్కారాలు లభించాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, భూగర్భగనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయం వద్ద మీడియా పాయింట్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పంచాయతీరాజ్ మంత్రులతో ప్రధానమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రాలకు వచ్చిన అవార్డులను ప్రకటించారని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదిగా మన రాష్ట్రంకు వచ్చిన 17 అవార్డులను ఆయా పంచాయతీలు, మండలాలు, జిల్లా పరిషత్ ప్రతినిధులు అందుకున్నారని తెలిపారు. అంతేకాకుండా రాష్ట్ర స్థాయిలో ఈ గవర్నెన్స్ (ఈ-పంచాయత్) కేటగిరిలో ద్వితీయ పురస్కారం మన రాష్ట్రానికి లభించడం సంతోషకరమని అన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజలకు అత్యుత్తమ పాలనను అందించేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఎంతో ముందుచూపుతో విప్లవాత్మకంగా ప్రారంభించిన సచివాలయ వ్యవస్థ పనితీరుకు ఈ అవార్డులే నిదర్శనమని అన్నారు. నేడు గ్రామాల్లో ప్రతి పౌరుడికి ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వచ్చాయని, పంచాయతీలు, గ్రామ సచివాలయాలు నిత్యం ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందించడంలో చక్కగా పనిచేస్తున్నాయని అన్నారు. మహాత్మాగాంధి కలలు కన్న గ్రామ స్వరాజ్యంను ఆచరణలోకి తీసుకువచ్చేందుకు సీఎం ప్రారంభించిన సచివాలయ వ్యవస్థ పంచాయతీలను మరింత బలోపేతం చేస్తోందని అన్నారు. రానున్న రోజుల్లో కోర్ట్ తీర్పు అనంతరం ఫలితాలు వెలుడిన తరువాత జిల్లా, మండల పరిషత్ సభ్యులు, పంచాయతీ సర్పంచ్‌లు, వార్డు సభ్యుల భాగస్వామ్యంతో గ్రామ పాలన మరింత పారదర్శకంగా, అభివృద్ధి దిశగా సాగుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులను పంచాయతీలు సాధిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పది ,ఇంటర్ పరీక్షలను రద్దు చేయండి

### ఏపీ లో జర్నలిస్టులను ఆదుకోండి

### రాష్ట్ర ప్రభుత్వానికి అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి

కర్నూలు, ఏప్రిల్ 24ప్రస్తుత క రోన విపత్కర పరిస్థితుల్లో పది, ఇంటర్ పరీక్షలను రద్దు చేసి విద్యార్థులను పై తరగతులకు ప్రమోట్ చేయాలని అన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది .ఈ మేరకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మహబూబ్బాషా, ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రోజురోజుకు కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన పరీక్షలను రద్దు చేయాలని వారు కోరారు .ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది ప్రజలు, విద్యార్థులు కరోనా బారిన పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పరీక్షలు నిర్వహిస్తే కరోనా మహమ్మారి మరింతగా విజృంభించే అవకాశం ఉందని ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పదో తరగతి ,ఇంటర్ విద్యార్థులను పై తరగతులకు ప్రమోట్ చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని వారిరువురు ఆ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం జర్నలిస్టుల పరిస్థితి దయనీయంగా ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఏడాదికాలంగా ఏపీ లోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేక చిన్న పత్రికలు,స్థానిక పత్రికలు ,కేబుల్ ఛానల్ లు మూతపడే పరిస్థితికి చేరుకున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు .అనేక మంది నిరుద్యోగులు సమాజ సేవ చేస్తూ పత్రికా వ్యవస్థ ద్వారా ఉపాధి పొందుతున్నారని, ప్రస్తుతం విపత్కర పరిస్థితుల వల్ల వారి జీవన పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పత్రికలకు ప్రకటనలు లేక, పాత్రికేయులకు కనీస జీ త భత్యాలు లేక, ఏడాదికాలంగా కనీస గుర్తింపు కార్డు అయిన అక్రిడిటేషన్ కార్డు కూడా లేక రాష్ట్రంలోని జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు .రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆంధ్రప్రదేశ్లోని అన్ని వర్గాల విలేకరులను ఫ్రంట్ లైన్ వారియర్ గా గుర్తించి ,25 వేల రూపాయల తక్షణ ఆర్థిక సాయం అందించాలని, దరఖాస్తు చేసిన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని, అలాగే విలేకర్ల అందరికీ కరోనా వ్యాక్సిన్ వెంటనే చేపట్టాలని అన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మహబూబ్ బాషా, ఏపీ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ సత్తార్ ఆ ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

## జస్టిస్ ఎన్వీ రమణకు శుభాకాంక్షలు తెలిపిన సీఎం జగన్

అమరావతి: సుప్రీంకోర్టు 48వ ప్రధాన న్యాయమూర్తిగా శనివారం ప్రమాణస్వీకారం చేసిన జస్టిస్ నూతలపాటి వెంకట రమణకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఆయన తన అధికారిక ట్విటర్ ఖాతా నుంచి శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి



కే. చంద్రశేఖర్ రావు కూడా జస్టిస్ ఎన్వీ రమణకు శుభాకాంక్షలు తెలిపారు.కాగా, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిన్ బాబ్డే పదవికాలం ముగియడంతో తదుపరి సుప్రీంకోర్టు 48వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్వీ రమణ నియమితులయ్యారు. భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్వీ రమణను రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయించారు. కరోనా నేపథ్యంలో ఈ కార్యక్రమానికి కొద్ది సంఖ్యలోనే అతిథులు హాజరయ్యారు. ఉపరాష్ట్రపతి, ప్రధాని, పలువురు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, కేంద్రమంత్రులు, న్యాయశాఖ ఉన్నతాధికారులతో పాటు జస్టిస్ ఎన్వీ రమణ కుటుంబ సభ్యులు మాత్రమే పాల్గొన్నారు.

## కోవిడ్ కంట్రోల్ ను పరిశీలించిన మంత్రి ఆళ్ల నాని

ఏలూరు పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు లోని జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కోవిడ్ కమాండ్ కంట్రోల్ రూమ్, 104 , 1902 కాల్ సెంటర్లను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని శనివారం పరిశీలించారు. కాల్ సెంటర్ విధివిధానాలను మంత్రి నాని కు జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా వివరించారు. కాల్ సెంటర్ కు ప్రతిరోజు ఎన్ని కేసులు ఫిర్యాదులు అందుతున్నాయి... వాటిలో ఎన్ని పరిష్కరిస్తున్నారు... ఏ విధంగా స్పందిస్తున్నారు... అనే విషయాలను సిబ్బందిని అడిగి మంత్రి నాని తెలుసుకున్నారు. కరోనా బాధితులు , అనుమానితులకు మెరుగైన సేవలు అందించే విధంగా కాల్ సెంటర్ సిబ్బంది పని చేయాలని ఆళ్ల నాని సూచించారు. .పశ్చిమగోదావరి జిల్లాలో కరోనా కేసులు పెరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.వ్యాక్సినేషన్,పరీక్షల నిర్వహణ వేగవంతం చెయ్యాలని సూచించారు.



## సీజేఐగా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ ఎన్వీ రమణ

న్యూఢిల్లీ: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ నూతలపాటి వెంటక రమణ నేడు(శనివారం) బాధ్యతలు స్వీకరించారు. జస్టిస్ బాబ్డే పదవీ కాలం ముగియడంతో ఆయన స్థానంలో 48వ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఉదయం 11 గంటలకు జస్టిస్ ఎన్వీ రమణతో రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ప్రమాణం స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, కేంద్రమంత్రులు, న్యాయమంత్రిత్వ శాఖ ఉన్నతాధికారుల, జస్టిస్ ఎన్వీ రమణ కుటుంబ సభ్యులు హాజరయ్యారు. 1957 ఆగష్టు 27 వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లా పొన్నవరం గ్రామంలో జన్మించిన ఎన్వీ రమణ.. 2000 సంవత్సరంలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా ఎంపికయ్యారు. ఆ తర్వాత ఏపీ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా, ఢిల్లీ హైకోర్టు ప్రధాన



న్యాయమూర్తిగా వ్యవహరించారు. 2014 ఫిబ్రవరి 17 వ తేదీన ఎన్వీ రమణ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా వచ్చారు. జూన్ 27, 2000లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తిగా నియమితులయ్యారు. దేశ అత్యున్నత న్యాయ పీఠం అధిష్టించిన రెండో తెలుగు వ్యక్తిగా జస్టిస్ ఎన్వీ రమణ చరిత్ర సృష్టించారు.గతంలో 1966- 67లో జస్టిస్ కోకా సుబ్బారావు సీజేఐ పనిచేశారు. 54 ఏళ్ల తర్వాత మళ్లీ తెలుగు వ్యక్తి అత్యున్నత న్యాయం పీఠం ఎక్కారు. వచ్చే ఏడాది ఆగస్టు 26 వరకు అంటే 16 నెలల పాటు జస్టిస్ ఎన్వీ రమణ చీఫ్ జస్టిస్‌గా కొనసాగనున్నారు. ప్రస్తుతం దేశాన్ని కరోనా మహమ్మారి వణికిస్తున్న వేళ సీజేఐగా జస్టిస్ ఎన్వీ రమణ బాధ్యతలు చేపడుతున్నారు. కరోనా నియంత్రణ అంశంపై సుమోటో కేసును సీజేఐగా జస్టిస్ ఎన్వీ రమణ విచారణ జరుపబోతున్నారు.

## దేశాన్ని, రా(ష్టాన్ని విద్యార్థులు ముందుకు తీసుకెళ్లాలి : మంత్రి ఆదిమూలపు

అనంతపురం: దేశాన్ని, రా(ష్టాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉ ందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ వ్యాఖ్యానించారు. శనివారం జేఎన్టీయూ స్నాతకోత్సవంలో గోల్డ్ మెడల్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆదిమూలపు మీడియాతో మాట్లాడుతూ..



జేఎన్టీయూ స్నాతకోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ జగన్ అన్న విద్యా దీవెన, వసతి దీవెన ద్వారా విద్యార్థులకు తోడ్పాటును ఇచ్చారన్నారు. ప్రతి విద్యార్థి సాంకేతికతను ఉపయోగించుకొని ముందుకెళ్లాలని సూచించారు. కరోనా ఉన్నా.. ఆన్‌లైన్ క్లాసెస్ ఉండేలా చూసాం ... విద్యపై ఎక్కడ నిర్లక్ష్యం చేయలేదని మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు.

## ఆ ఎమ్మెల్యేలకు కోచింగ్ ఇచ్చేది కేసీఆరే..: బండి సంజయ్

వరంగల్: ఓరుగల్లు ప్రజల్లో కాకతీయుల రక్తం ప్రవహిస్తోంది... పౌరుషాల గడ్డ ఓరుగల్లు.. ఓరుగల్లు ప్రజలు కబ్జాకోరులను అడ్డుకుంటారని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండిసంజయ్ వ్యాఖ్యానించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆర్రేడీ వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ ఉంది.. ఆ కోచ్ ఫ్యాక్టరీకి కోచ్ కేసీఆరే అని చెప్పారు. కబ్జాలపై ఇక్కడి ఎమ్మెల్యేలకు కోచింగ్ ఇచ్చేది సీఎం కేసీఆరే అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో హైదరాబాద్ తర్వాత వరంగల్‌లోనే కబ్జాలు పెరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.రౌడీ షీటర్లు, తలలు నరికిన వారికి, నగర బహిష్కరణ చేసిన వ్యక్తులకు టీఆర్ఎస్ టికెట్లు ఇచ్చిందన్నారు. టీఆర్ఎస్ నేతలు తప్పుడు అభ్యర్థులను ఎంపిక చేశామని భద్రకాళీ గుడి వద్ద ముక్కునేలకు రాయాలని చెప్పారు. వరంగల్ కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ సమస్యలపై బీజేపీ పోరాటం చేసింది, అందుకే ప్రజల నుంచి అనూహ్య స్పందన కన్పిస్తోందని తెలిపారు. అన్ని సర్వేల్లో బీజేపీ గెలుస్తుందని తేలిందన్నారు. సర్వేలు బీజేపీకి అనుకూలంగా ఉండడంతో అధికార టీఆర్ఎస్ కుట్రలు చేస్తోందని ధ్వజమెత్తారు. టీఆర్ఎస్ నాయకులను చూసి ప్రజలు ఛీత్కరించుకుంటున్నారని బండి సంజయ్ పేర్కొన్నారు.

## జర్నలిస్టుల ఆరోగ్యంపై ప్రభుత్వం దృష్టి సారించాలి: నాదెండ్ల



అమరావతి: జర్నలిస్టుల ఆరోగ్యంపై ప్రభుత్వం దృష్టి సారించాలని జనసేన నేత నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు. శనివారం మనోహర్ మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం జర్నలిస్టుల బాధలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. నిబంధనల పేరుతో రిపోర్టర్లకు అక్రెడిటేషన్ కార్డులు నిలిపివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. రాష్ట్ర సమాచార శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని చెప్పారు. జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు వ్యాక్సిన్ వేయాలన్నారు. జర్నలిస్టులు ప్రాణాలకు తెగించి విధులు నిర్వహిస్తున్నారని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆసుపత్రికి అదనంగా 250 పడకలు: రాజ్‌నాథ్

న్యూఢిల్లీ: దేశ రాజధానిలో పెరుగుతున్న కరోనా కేసుల దృష్ట్యా సర్దార్ వల్లభాయ్ పటేల్ కోవిడ్ ఆసుపత్రిలో శనివారం నుంచి అదనంగా 250 పడకలను డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డవలప్‌మెంట్ (డీఆర్‌డీఏ) అందుబాటులోకి తీసుకు రానునట్టు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



తెలిపారు. దీంతో సర్దార్ వల్లభాయ్ పటేల్ కోవిడ్ ఆసుపత్రిలో పడకల సంఖ్య 240 నుంచి 500కు చేరనున్నట్టు చెప్పారు. ఢిల్లీ కంటోన్మెంట్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ కోవిడ్ ఆసుపత్రి సౌకర్యాన్ని గత ఫిబ్రవరిలో కోవిడ్ కేసులు తగ్గుముఖం పట్టడంతో డీఆర్‌డీఓ మూసేసింది. మళ్లీ కోవిడ్ కేసులు పెరగడంతో తిరిగి తెరిచారు.

# సంపాదకీయం

ఆదివారం 25 ఏప్రిల్ 2021

## ఆరోగ్యంతో వ్యాపారం......

కరోనా కాటేస్తోంది. దేశ పౌరుడికి సంక్షోభ కాలంలో కనీస మద్దతు లభించదు. ఆస్పత్రిలో బెడ్ దొరకదు.. ఊపిరి ఆడకపోతే ఆక్సిజన్ అందదు.. చివరికి ప్రాణాలు నిలబెట్టుకోవడానికి ఓ టీకా కూడా దొరకదు. ప్రజలందరూ ఎవరి ఖర్మను వారు అనుభవించాల్సిందే. 130 కోట్ల మంది ప్రజలు భయంతో బతుకుతున్నారు. రాత్రి పడకుంటే మళ్లీ లేస్తామా లేదా అన్నంత భయంతో బతుకుతున్నారు. అయితే ఈ భయాల్లోనూ రకాలున్నాయి. ఓ పది శాతం మందికి ధీమా ఉంది. ప్రజల సొమ్ములతో కట్టిన ఆస్పత్రులు? అత్యాధునిక వైద్య సౌకర్యాలు తమకు అందుబాటులో ఉంటాయని వారందరికీ ధీమా ఉంది. కనీసం డబ్బులతో అయినా చావకుండా బతకుతామని చాలా మందికి ధైర్యం ఉంది. కానీ.. తొంభై శాంత మంది ప్రజలు భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. ఈ పరిస్థితికి కారణం ఎవరు..?. దేశంలో వైరస్ ఇప్పుడు నలుమూలలా పాకిపోయింది. ఎంతగా అంటే.. చాలా ప్రాంతాల్లో పాజిటివిటీ రేట్ యాభై శాతం ఉంది. అంటే సగానికి సగం మంది వైరస్ బారిన పడ్డారు. ఇంత దారుణమైన పరిస్థితి ఎందుకొచ్చింది. కరోనా వైరస్‌ను తొక్కేశామని.. ప్రపంచానికే ఆదర్శంగా నిలిచామని స్వకుచమర్ధనం చేసుకున్న పాలకులు ఇప్పుడు.. కూడా అదే పని చేస్తున్నారు కానీ.. తప్పు ఎక్కడ జరిగిందో గుర్తించడానికి సిద్ధపడటం లేదు. నిప్పుల మీద దుప్పటి కప్పినట్లుగా? వైరస్ ప్రభావాన్ని నిపుణులు చెబుతున్నా? పట్టించుకోకుండా.. నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారు. దాని ఫలితమే ఇప్పటి పరిస్థితి. దేశంపై పెను ప్రళయంలా విరుచుకుపడిన వైరస్ ఇప్పుడు స్మశానాలను ఇరవై నాలుగు గంటలూ పని చేసేలా చేస్తోంది. ఆస్పత్రుల్లో ఖాళీ లేకుండా చేస్తోంది.మొదటి విడత వైరస్ విజృంభణను పాలకులు ఓ సంక్షోభంలా చూడలేదు. ఓ అవకాశంలా చూశారు. ఆ ప్రయత్నాల్లో చిత్తశుద్ధి లేకపోవడంతో.. వైరస్‌ను కట్టడి చేయలేకపోయారు. కానీ తొక్కి పెట్టారు. ప్రజల్ని మభ్య పెట్టారు. వైరస్ అంతమయిందనే భ్రమను కల్పించారు. చివరికి లాక్ డౌన్‌ను కూడా వ్యాపారం.. రాజకీయం చేసేశారు. లాక్‌డౌన్ అనేది ప్రజలకు కష్టమేమో కానీ.. పాలకులకు మాత్రం? ఆదాయవనరులా మారింది. లాక్ డౌన్ తర్వాత జీఎస్టీ పన్నుల ఆదాయం రూ. లక్షా ఇరవై ఐదు వేల కోట్లకుపెరిగింది. ఎలా పెరిగింది. దేశంలో పేదల కుటుంబాల సంఖ్య పదమూడు కోట్లకు పెరిగింది. మధ్య తరగతి నుంచి పేదల స్థాయికి ఐదు కోట్ల కుటుంబాలు పడిపోయాయి. దేశంలో ఒకరిద్దరు కార్పొరేట్లు తప్ప అందరూ నష్టపోయారు. మరి ప్రభుత్వానికి ఆదాయం ఎలా పెరిగింది..? కరోనా బూచి చూపి వడ్డించిన పన్నులతో పెరిగింది. లాక్‌డౌన్ దెబ్బకు? సర్వం కోల్పోయిన జనం కొన్ని లక్షల మంది ఉన్నారు. కానీ ఆ సమయంలో మరోసారి ఇలాంటి మహమ్మారి వస్తే ఎలా ఎదుర్కొవాలన్న ఆలోచన చేయలేదు. దేశంలో వైద్య మౌలిక సదుపాయాలు పెంచడానికి పైసా కూడా ఖర్చు పెట్టలేదు. అనుభవాలు నేర్పిన పాఠంతో ప్రజలకు భరోసా ఇద్దామనే ప్రయత్నం చేయలేదు. కరోనా మొదటి వేవ్ వచ్చినప్పుడు కనీసం శానిటైజర్ కూడా లభించేది కాదని ఇప్పుడు? శానిటైజర్లు, మాస్కులు? పీపీఈ కిట్లు అన్నీ.. సొంతంగా ఉత్పత్తి చేసుకుంటున్నామని కొంత మంది సోకాల్డ్ దేశభక్తులు ప్రచారం చేసుకుంటూ ఉంటారు. ఇలాంటివి మంచివే.. కానీ.. ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు ఎందుకు పెంచలేదు..? మహమ్మారి మళ్లీ విరుచుకుపడే ప్రమాదం ఉందన్న ఆలోచన ఎందుకు చేయలేదు..? అన్నది ఎవరికీ అర్థం కాని విషయం. ఏడాదిలో కరోనాను ఎదుర్కొనేందుకు ఏం చేశారు..? కరోనా సాకు చెప్పి? కేంద్రం.. రాష్ట్రాలు వందల కోట్ల విరాళాలు వసూలు చేశాయి. అంతకు మించి.. కొన్ని లక్షల కోట్ల అప్పు చేశాయి. అంతే కాదు.. ప్రజల ఆదాయం పడిపోయిందని.. ధరలు పెరుగుతాయని తెలిసి కూడా.. పెట్రో పన్నులు బాదేశారు. ఇదంతా ప్రజల కోసమేనని చెప్పారు. కానీ? ఆ సొమ్ములతో కనీసం ఒక్క వెంటిలేటర్ అయినా కొనుగోలు చేశారా అన్నది ఇప్పుడు ప్రశ్న. ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశంలో భారత్ రెండోది. జీవన శైలి కూడా భిన్నం. భారత్ లాంటి చోట్ల కరోనా వ్యాప్తి అంటూ జరిగితే? కట్టడి చేయడం అసాధ్యమని.. నిపుణులు చెప్పాల్సిన పని లేదు. కామన్‌సెన్స్ ఉన్న వారు అంచనా వేస్తారు. మరి పాలకులు ఎందుకు అంచనా వేయలేకపోయారు..? . ఇప్పుడు ఆక్సిజన్ లేక ప్రాణాలు పోగొట్టుకున్న వారి కుటుంబాలకు ఎవరు సమాధానం చెబుతారు..? వైద్యం అందక ఆస్పత్రి మెట్ల మీదనో? ఫుట్ పాత్‌ల మీదనో చనిపోతున్న వారి దుస్థితికి బాధ్యత ఎవరు తీసుకుంటారు..? అటు వైరస్ భయంతో.. ఇటు కాలే కడుపు భయంతో నలిగిపోతున్న మధ్య తరగతి ప్రజలకు ఎవరు ధైర్యం చెబుతారు?? ఆలికి అన్నంపెట్టి, ఊరికి ఉపకారం చేసినట్లు ప్రచారం చేసుకోవడమే కాదు.. ప్రజలకు చెందాల్సిన.. దక్కాల్సిన ప్రయోజనాలను కూడా ప్రచారం కూడా వాడేసుకున్న పాలకులు ఇప్పుడు కళ్ల ముందు కనిపిస్తున్నారు. ఏ దేశం అయినా ముందుగా సొంత ప్రజల గురించి ఆలోచిస్తుంది. ఆమెరికా అయినా ఆఫ్రికా అయినా అదే చేస్తుంది. ఎందుకంటే? ఆ దేశ పౌరులు బాగుంటేనే దేశం బాగుంటుంది. అందుకే అమెరికా.. తమ దేశ పౌరుల కోసమే .. యుద్ధ ప్రాతిపదికన వ్యాక్సిన్ వేస్తోంది. పెద్దన్న పాత్ర పోషిస్తున్నప్పటికీ? వాళ్ల ప్రజలకు ఆపేసి.. ఇతర దేశాలకు పంపలేదు. కానీ ఇండియా లాంటి దేశం? టీకాలను ఇతర దేశాలకు పంపిణీ చేసింది. రెండు డోసులు టీకాలు వేసుకున్న భారతీయులు.. పట్టుమని రెండు కోట్ల మంది కూడా లేరంటే అది పాలకులు ప్రజలపై చూపిస్తున్న వివక్ష కాదా..? అదే సమయంలో.. విదేశాలకు పదిహేను కోట్లకుపైగా టీకా డోస్‌లు అమ్మకానికి పెట్టారు. కొన్ని ప్రచారం కోసం ఉచితంగా పంపించారు. కెనడాలాంటి దేశాల్లో టీకాలు ఇచ్చినందుకు ఫ్లెక్సీలు పెట్టారంటూ ప్రచారం చేసుకున్నారు. అది మంచిదే .. మరిఇండియాలో అదే టీకాల్లేక విలవిల్లాడుతున్న జనం కళ్ల ముందు కనిపిస్తున్నారు. మరి ఇక్కడేం ఫ్లెక్సీలు పెట్టాలి..?. ఏ దేశ ప్రజల నుంచి పన్నుల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారో? వారికి చేస్తున్న సాయం పిసరంత. అయినప్పటికీ.. తాము ఎంతో చేస్తున్నామని చెప్పుకుంటూ? వారికి తీరని అన్యాయం చేస్తున్నారు. అది టీకా విషయంలోనూ మరోసారి బయటపడింది. కనీసం ఇప్పుడు టీకాలను కూడా ప్రజలకు ఉచితంగా ఇచ్చే ఆలోచన చేయడం లేదు. నలభై ఐదేళ్లు పైబడిన వారికి ఒక్క డోస్ టీకా వేసి..

# అమరావతికి అప్పులు ఇవ్వం

### తేల్చి చెప్పిన బ్యాంకర్లు

విజయవాడ, ఏప్రిల్ 24, (న్యూస్ పల్స్)ఏపీ రాజకీయాల గురించి బ్యాంకులకు కూడా పూర్తి అవగాహన వచ్చేసినట్లుగా ఉంది. అందుకే ఏపీ రాజధాని ఏది అంటే అవి కూడా తడుముకోకుండా ఒక్కటే సమాధానం చెబుతున్నాయి. అమరావతి మాత్రం కాదు అన్నదే ఆ సమాధానం. అందుకే అమరావతిలో సర్కార్ నిర్మాణాలు చేపడతామంటే కూడా ఒక్క పైసా కూడా బ్యాంకుల నుంచి అప్పు పుట్టే పరిస్థితి లేదుట. ఇపుడున్న పొలిటికల్ సినేరియాలో ఎందుకు అప్పులు ఇవ్వాలి, ఇస్తే మాత్రం రాజధాని కాని రాజధాని అమరావతి నుంచి ఎలా వసూల్ అవుతాయి అన్న బోలేడు సందేహాలు కూడా బ్యాంకర్లకు పుడుతున్నాయట.తాజాగా జగన్ ప్రభుత్వం అమరావతిలో పెండింగులో ఉన్న కొన్ని నిర్మాణాలను పూర్తి చేయాలని నిర్ణయించింది. అమరావతి రీజనల్ డెవలప్మెంట్ అథారిటీ ఈ నిర్మాణాలకు ఏకంగా రెండు వేల కోట్లు పైదాకా ఖర్చు అవుతుందని లెక్క వేసింది. దాంతో బ్యాంకుల నుంచి రుణాలు తెచ్చి వాటిని పూర్తి చేయాలని జగన్ సర్కార్ భావించింది. ఈ మేరకు ఏఎంఆర్డీఏ రుణం కోసం బ్యాంకుల తలుపును తట్టింది. అయితే దీనికి బ్యాంకుల నుంచి షాకింగ్ ఆన్సర్ వచ్చినట్లుగా చెబుతున్నారు. తాము గతంలో మంజూరు చేసిన మూడు వేల కోట్ల రూపయాల రుణం సంగతి ముందు తేల్చాలని బ్యాంకులు కోరినట్లుగా ప్రచారంలో ఉంది. ఆ నిర్మాణాలను పూర్తి చేశామన్న నివేదికలు ఇస్తేనే కొత్త రుణం గురించి మాట్లాడాలని చెప్పారని టాక్. అంటే అప్పు లేదని చెప్పకుండా ఇలా జవాబు చెప్పారని అంటున్నారు.ఉంటే సాధారణంగా బ్యాంకులు ఎవరికైనా రుణాలు ఇస్తాయి. అది కూడా ప్రభుత్వం తలపెట్టే అభివృద్ధి కార్యక్రమాలకు రుణం ఇవ్వడానికి సదా ముందుంటాయి. కానీ అమరావతి విషయంలో జగన్ సర్కార్ ఆలోచనలు వేరుగా ఉండడంతోనే బ్యాంకర్లు వెనకంజ వేశారు అంటున్నారు. కొత్తగా రుణం ఇచ్చినా కూడా ఉపయోగం లేదన్న భావనతోనే ఇలా చేశారు అంటున్నారు. అమరావతి రాజధానిగా ఇకపైన ఉండబోదు అన్న నిర్ధారణకు వచ్చాకే ఇలా మోకాలడ్డారా అన్న చర్చ కూడా వస్తోంది.స్థానిక ఎన్నికలు ఏపీలో పూర్తి అయ్యాయి. కడప జిల్లాలో ఒక ఉప ఎన్నిక తప్ప మరే ఎన్నికలు దగ్గరలో లేవు. దాంతో జగన్ సర్కార్ విశాఖ వైపు వేగంగా అడుగులు వేస్తోంది. దాని కోసం ముహూర్తాలు కూడా పెట్టుకున్నారని టాక్. మరి దాటేస్తున్న అమరావతి రాజధానికి బ్యాంకులు రుణాలు ఇచ్చి అవి వసూల్ కాక నానా అవస్థలు పడడం ఎందుకు అన్న ముందు చూపుతోనే ఇలా వ్యవహరించాయి అన్న మాట అయితే ఉంది. ఏది ఏమైనా అమరావతి కథలు ఇపుడు అందరికీ తెలిసిపోవడమే అతి పెద్ద విషాదం.

# సంగం పాపంలో ఎవరు...

గుంటూరు, ఏప్రిల్ 24, (న్యూస్ పల్స్ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు గతంలో తాను తీసుకున్న నిర్ణయాలు ఇప్పుడు ఆయనకు శాపంగా పరిణమించాయి. ఆయన జగన్ పై విమర్శలు చేసినా నాలుగు వేళ్లు చంద్రబాబువైపే చూపేలా ఉన్నాయి. నిజానికి సహకార వ్యవస్థను నిర్వీర్యం చేసింది చంద్రబాబు. తనకు తాను సీఈవోగా ప్రకటించుకున్న చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా ఉన్న ప్పటి నుంచే కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. చక్కెర ఫ్యాక్టరీలు, డెయిరీలు మూతపడ్డాయి.ప్రయివేటీకరణతోనే అభివృద్ధి అన్న నినాదంతోనే చంద్రబాబు గతంలో పనిచేశారు. ఇక డెయిరీల విషయానికి వస్తే చంద్రబాబు తన సొంత సంస్థ హెరిటేజ్ కోసం అనేక డెయిరీలను ముంచేశారన్న ఆరోపణలున్నాయి. చిత్తూరు, ఒంగోలు ఇలా ఒక్కటేమిటి హెరిటేజ్ దెబ్బకు అనేక డెయిరీలు ఆర్థికంగా ఒడిదుడుకులు ఎదుర్కొన్నాయి. చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలతో డెయిరీలు మూతపడిన ఘటనలు కూడా ఉన్నాయి.ఇక సంగం డెయిరీ విషయానికొస్తే తొలినుంచి దూళిపాళ్ల నరేంద్ర కుటుంబం ఛైర్మన్ గా ఉంటుంది. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా సంగం డెయిరీని దెబ్బతీయాలని చంద్రబాబు చూశారన్న విమర్శలున్నాయి. సంగం డెయిరీ పాలకవర్గం నుంచి తప్పుకోవాలని చంద్రబాబు ధూళిపాళ్ల నరేంద్ర పై వత్తిడి తెచ్చారంటారు. అయితే తమ కుటుంబానికి వారసత్వంగా వస్తున్న సంగం డెయిరీ ఛైర్మన్ పదవిని వదులుకోవడానికి నరేంద్ర సిద్దపడలేదు.అందుకనే చంద్రబాబు ధూళిపాళ్ల నరేంద్ర కు మంత్రివర్గంలోనూ చోటు కల్పించలేదంటారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నరేంద్రకు ప్రభుత్వంలో ఏ పదవి దక్కకపోవడానికి సంగం డెయిరీయే కారణమన్నది పార్టీలో ప్రతి ఒక్కరికీ తెలుసు. కానీ డెయిరీ పై ఉన్న మక్కువ కారణంగా నరేంద్ర చంద్రబాబు డెయిరీ చై?ర్మన్ పదవి నుంచి తప్పుకోలేదంటారు. ఇప్పుడ చంద్రబాబు జగన్ ను సహకారవ్యవస్థ నిర్వీర్యం చేస్తున్నారని, అమూల్ ను తెచ్చి రాష్ట్ర డెయిరీలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శలు చేసినా పెద్దగా ప్రజలు పట్టించుకోరు. ఆయన విధానాలే ఆయన విమర్శలకు చెక్ పెడుతున్నాయిటీడీపీ మూలాలపైనే గురిఎన్ని విమర్శలొచ్చినా జగన్ తగ్గడం లేదు. టీడీపీ నేతల వరస అరెస్ట్ లతో బెంబె?లెత్తిస్తున్నారు. జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టిన తర్వాత వరసగా టీడీపీ నేతలను అరెస్ట్ చేస్తుండటం ఏపీలో చర్చనీయాంశంగా మారింది. సీనియర్ నేతలనే వైసీపీ ప్రభుత్వం టార్గెట్ చేసిందన్న విమర్శలు టీడీపీనేతలు చేస్తున్నారు. ప్రధానంగా తెలుగుదేశం పార్టీ వాయిస్ ను బలంగా విన్పించే వారినే అరెస్ట్ చేస్తున్నారు. తాజాగా ధూళిపాళ్ల నరేంద్ర అరెస్ట్ తో మరోసారి చర్చనీయాంశంగా మారింది.జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ నేతల ఆర్థిక మూలాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని టీడీపీ నేతలు చెబుతున్నారు. గీతం యూనివర్సిటీ అక్రమంగా ఆక్రమించుకున్న స్థలాన్ని జగన్ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అలాగే వెలగపూడి రామకృష్ణ ఆక్రమించిన ప్రభుత్వ భూమిని కూడా స్వాధీనం చేసుకుంది. శుక్ర, శనివారాలు వస్తున్నాయంటే టీడీపీ నేతలు బెదిరిపోయేలా జగన్ ప్రభుత్వం చర్యలుంటున్నాయని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.తొలుత ఈఎస్ఐ స్కాంలో అచ్చెన్నాయుడును అరెస్ట్ చేశారు. ఆ తర్వాత కొల్లు రవీంద్రను ఒక హత్య కేసులో నిందితుడిగా పేర్కొంటూ అరెస్ట్ చేశారు. వీరిద్దరూ జైలు జీవితం గడిపి తర్వాత బెయిల్ పై బయటకు వచ్చారు. వీరిద్దరూ తెలుగుదేశం పార్టీ వాయిస్ ను బలంగా విన్పించే వారే. ఇక మరో సీనియర్ నేత దేవినేని ఉమపై సీఐడీ కేసు నమోదయింది. ఆయనకు జగన్ ను విమర్శించిన కేసులో సీఐడీ పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ నెల 29వ తేదీన ఆయన విచారణకు హాజరుకావాల్సి ఉంది.ఇక తాజాగా ధూళిపాళ్ల నరేంద్ర ను నేడు అరెస్ట్ చేశారు. ఆయన గత కొంత కాలంగా రాజధాని అమరావతి భూములు, విశాఖ భూములపై ఆరోపణలు చేస్తున్నారు. దీనిని జగన్ ప్రభుత్వం సీరియస్ గా తీసుకుందని చెబుతున్నారు. సంగం డెయిరీలో జరిగిన అవకతవకలపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈయన సంగం డెయిరీ ఛైర్మన్ గా ఉన్నారు.

# ప్రతిపక్షాలపై సర్పయాగం...

విజయవాడ, ఏప్రిల్ 24, (న్యూస్ పల్స్)జగన్ అన్న క్యారక్టర్ ఇప్పటిదాకా టీడీపీకి ఎక్కడా తగిలి ఉండదు. జగన్ కంటే ముందు ఎంతో మంది ముఖ్యమంత్రులను చూసిన తెలుగుదేశం నాయకులు జగన్ తోనూ అదే గేమ్ ఆడుతున్నారు. కంప్లీట్ ట్రెడిషనల్ పాలిటిక్స్ నే వారు ఫాలో అవుతున్నారు. కానీ అక్కడ ఉన్నది జగన్. ఆయనకు ఎలాంటి మొహమాటాలూ లేవు, అంతే కాదు, ఆయన తలచుకుంటే ఎవరైనా జైలు ఊచలు లెక్కబెట్టాల్సిందే. తెలుగుదేశంలో ఉన్న బిగ్ షాట్స్ ని లెక్క పెట్టి మరీ లెక్క తేల్చేసే పనిలో జగన్ ఉన్నారు. టీడీపీ మాత్రం రొటీన్ పాలిటిక్స్ చేస్తూ జగన్ దూకుడు ముందు చేతులెత్తేస్తోంది. సంగం డైరీ చైర్మన్, అయిదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ధూళిపాళ్ళ నరేంద్ర చౌదరిని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. యధా ప్రకారం టీడీపీ దాని అనుకూల మీడియా కక్ష సాధింపు అంటూ విమర్శలు మొదలెట్టాయి. మా మీద పగ పట్టారంటూ పసుపు తమ్ముళ్ళు సెంటిమెంట్ ని పండించే ప్రయత్నం చేస్తున్నాయి. నిజానికి జగన్ సర్కార్ ఏ ఆధారమూ లేకుండా ఊరికే అరెస్టులు చేయడంలేదని ఆ పార్టీ నేతలు అంటున్నారు. పైగా అవినీతి అక్రమాలు చేస్తూంటే చూస్తూ ఊరుకోవాలా అంటూ గట్టిగానే వైసీపీ నేతలు రివర్స్ అటాక్ చేస్తున్నారు. టీడీపీ ఇంతలోనే ఇలా పరేషాన్ అయితే ఎలా అంటున్నారు. ఇంకా పెద్ద లిస్టే తమ వద్ద ఉందని వైసీపీ నేతలు హడలకొడుతున్నారు.వైపు టీడీపీ సానుభూతిపరులు అయితే అరెస్టుల వరకూ ఓకే కానీ వారు చేసిన నేరాలు ఏంటో ఎస్టాబ్లిష్ చేయడమో ప్రభుత్వం విఫలమైందని అంటున్నారు. దాంతో ఇవి కేవలం రాజకీయ అరెస్టులు గానే చూడాల్సి ఉంటుందని కూడా అంటున్నారు. కానీ ఇక్కడ జగన్ ఎంచుకున్న వ్యూహమే వేరు. అరెస్టులు చేయడం, కేసులు పెట్టడం ద్వారా టీడీపీ పెద్ద లీడర్లను జనాల్లో పలుచన చేస్తున్నారు. వారు అధికారంలో ఉన్నపుడు ఏమేం చేశారు అన్నది ప్రజా కోర్టు ముందు పెడుతున్నారు. దానికి తోడు టీడీపీ నేతలు కూడా కేసు పూర్వపరాలు తెలియనీయకుండా స్టేలు తెచ్చుకోవడం కూడా జగన్ సర్కార్ చెప్పేవి జనాలు నమ్మేలా చేస్తోంది అంటున్నారు.

అపుడే ఏమైంది ముందుంది ముసళ్ళ పండుగ అని వైసీపీ నేతలు హింట్ ఇస్తున్నారు. పదమూడు జిల్లాల్లోని బడా నాయకులు, టీడీపీకి అన్ని విధాలుగా దన్నుగా ఉన్న వారిని ఏరివేసే భారీ సర్పయాగమే ఇపుడు జరుగుతోంది. ఒక విధంగా టీడీపీ కూశాలు కదిలించాలన్నదే జగన్ ఎత్తుగడ. ఈ సర్పయాగం లో పాములన్నీ కూడా ఎక్కడ చేరి ఎవరి సింహాసన్నాన్ని అల్లుకుని ఉన్నాయో ఆ మూలపురుషుడిని కూడా వాటితో పాటే బయటకు తీసుకురావాలన్నదే అతి పెద్ద టార్గెట్. చూడబోతే ఈ కథ ఇంతటితో ఆగేలా లేదు. మరో మూడేళ్ళ పాటు జగన్ కి అధికారం ఉంది. అందువల్ల ఇంకా ఎంత మంది పెద్ద నాయకుల అరెస్టులు ఉంటాయో, మరెంతమంది కీలక నేతల మీద కేసులు నమోదు చేస్తారో ఏపీ రాజకీయ తెర మీద చూడాల్సిందే.

# ఎక్కడికక్కడ స్వీయ లాక్ డౌన్

విజయనగరం కరోనా కల్లోలంతో ఎక్కడికక్కడ స్వీయ లాక్ డౌన్ పాటిస్తున్నారు.కరోనా సెకండ్ వేవ్ విజృంభిస్తున్న నేపథ్యంలో అనధికార కర్ఫ్యూ,లాక్ డౌన్ కొనసాగుతోంది.విజయనగరం జిల్లాలో కరోనా కేసులు విస్తృతంగా వ్యాపించడంతో వ్యాపారస్తులు,ప్రజలు స్వచ్ఛందంగా స్వీయ నిర్బంధం పాటిస్తున్నారు.కరోనా సెకండ్ వేవ్ విజయనగరం జిల్లాలో కల్లోలం సృష్టిస్తోంది.దీంతో లాక్ డౌన్ విధించక తప్పని పరిస్థితులు నెలకొంటున్నాయి.కరోనా సెకండ్ వేవ్విజృంభిస్తున్న నేపథ్యంలో ఎక్కడికక్కడ అనధికార కర్ఫ్యూ, లాక్ డౌన్ కొనసాగుతోంది.రోజువారీగా నమోదవుతున్న కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి. కొన్నిచోట్ల ప్రజలు, వ్యాపారస్తులు స్వీయ లాక్ డౌన్ విధించుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు ఉత్తరాంధ్రలో అనేకచోట్ల ప్రజలు వ్యాపారస్తులు లాక్ డౌన్ నిబంధనలు పాటిస్తున్నారు.వ్యాపార సంఘాలు ఒక అవగాహనతో పనివేళలు కుదించుకుంటున్నాయి. మరికొన్ని చోట్ల అధికార యంత్రాంగం, స్థానిక సంస్థలు నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నాయి. మధ్యాహ్నం తర్వాత నుంచి దుకాణాలు, ఇతర వాణిజ్య సముదాయాల్ని మూసేస్తున్నారు.మరోవైపు రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు కర్ఫ్యూ ఏపి సర్కారు ఆదేశాలు జారీచేసింది.దీంతో మధ్యాహ్నం వరకే దుకాణాలు తెరుచుకుంటాయని ప్రకటించటంతో సమీప ప్రాంతాల నుంచి వచ్చేవారి రద్దీ బాగా తగ్గిందని వ్యాపారులు అంటున్నారు.కరోనా సెకండ్ వేవ్ కారణంగా ఉత్తరాంధ్రజిల్లాల్లోనూ ఇదే రకమైన నిబంధనలు కొనసాగుతున్నాయి.ముఖ్యంగా విజయనగరం జిల్లాలోని సాలూరు, పార్వతీపురం,బొబ్బిలి,కురుపాంలలో మధ్యాహ్నం 2 గంటల తర్వాత దుకాణాలు మూసేస్తున్నారు. బొబ్బిలిలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకే కిరాణా, కూరగాయల దుకాణాలు తెరుస్తున్నారు.మరోవైపు జిల్లా ఉన్నతాధికారులు మార్గదర్శకాలు పాటించాలంటూ సూచిస్తున్నారు.కరోనా సెకండ్ వేవ్ విజృంభిస్తున్న దృష్ట్యా మాస్క్, ఫేస్ షీడ్, భౌతిక దూరం పాటించాల్సిందేనని స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే మాస్క్ లేని వారికి రూ.100 నుండి రూ 200 జరిమానా విధిస్తున్నారు. పబ్లిక్ ప్లేసుల్లో భౌతిక దూరం పాటించేలా చర్యలు తీసుకుంటున్నారు.

## కాంగ్రెస్ కమ్యూనిస్టులతో టీడీపీ పొత్తు దిశగా అడుగులు

విజయవాడ, ఏప్రిల్ 24, (న్యూస్ పల్స్)చంద్రబాబు ఏదో ఒకటి చేయాలి. ఇటు పవన్ కల్యాణ్ ను తనవైపునకు తిప్పుకోవాలి. లేదంటే మరో మార్గం చూడాలి. వచ్చే ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయడం మాత్రం అసాధ్యమని చంద్రబాబు నిర్ణయించారు. మరోసారి అపజయాన్ని ఎదుర్కునేందుకు సిద్ధంగా లేని చంద్రబాబు తొలుత బీజేపీతోనే సయోధ్య కోసం ప్రయత్నిస్తున్నారు. బీజేపీ జగన్ కు ఇచ్చిన ప్రయారిటీ చంద్రబాబుకు ఇవ్వడం లేదు. చంద్రబాబు వల్ల ఉపయోగం లేదని కూడా బీజేపీ గట్టిగా నమ్ముతుంది.మరోవైపు రాష్ట్ర నేతల్లో అత్యధిక మంది టీడీపీతో పొత్తును వ్యతిరేకిస్తున్నారు. దీంతో చంద్రబాబు ఆశలు నెరవేరే అవకాశాలు కష్టమే. ఇక పవన్ కల్యాణ్ ను మంచి చేసుకోవడం ఒక్కటే మార్గం. బీజేపీ లేకపోయినా పవన్ కల్యాణ్ అండ ఉంటే కొంత బలం పెరుగుతుందని చంద్రబాబు విశ్వసిస్తున్నారు. కానీ తరచూ పార్టీల జెండాలను మారుస్తూ ఉంటే పవన్ కల్యాణ్ తన ఇమేజ్ డ్యామేజీ అవుతుందని భావిస్తున్నారు. బీజేపీ అంగీకరిస్తే టీడీపీతో కలిసేందుకు పవవ్ కల్యాణ్ ఇష్టపడుతున్నారు. కానీ చంద్రబాబును బీజేపీ దరి చేరనివ్వడం లేదు.అయితే ఇప్పుడు చంద్రబాబు వద్ద ఒకే ఒక్క ఆప్షన్ ఉంది. కాంగ్రెస్ తో కలవడమే. కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుంటే కమ్యునిస్లు పార్టీలు కూడా కలసి వస్తాయి. పెద్ద కూటమిగా ఏర్పడుతుంది. బీజేపీ, జనసేన కూటమికి ధీటుగా తమ కూటమి ఉంటుందని చంద్రబాబు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ మీద ఇప్పుడిప్పుడే ఏపీ ప్రజల్లో ఆగ్రహం తగ్గుతుంది. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా కూడా అనారోగ్య కారణాలతో బయటకు రావడం లేదు. దీంతో ఆ ప్రభావం పెద్దగా ఉండదని చంద్రబాబు అనుకుంటున్నారు.ఇక ప్రత్యేక హోదా కాంగ్రెస్ తోనే సాధ్యమని ప్రజల ముందుకు మరోసారి వెళ్లే వీలుకలుగుతుంది. మోదీ ప్రభుత్వంపై కూడా వ్యతిరేకత దేశ వ్యాప్తంగా వ్యక్తమవుతుంది. గత ఎన్నికల్లోనే బీజేపీని ఏపీ ప్రజలు పక్కన పెట్టారు. ఈసారి జనసేన కలిసినా ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. దీనికి తోడు కాంగ్రెస్, కమ్యునిస్టులతో పొత్తు పెట్టుకుంటే తక్కువ స్థానాలతో సరిపెట్టేయవచ్చు. ఈ నేపథ్యంలో ఈ ప్రతిపాదనపై చంద్రబాబు పార్టీ సీనియర్ నేతలతో సీరియస్ గా చర్చిస్తున్నట్లు తెలిసింది. చంద్రబా?బ ఫస్ట్ ఆప్షన్ మాత్రం బీజేపీయేనట. చూడాలి ఏం జరుగుతుందో?

# జగన్ ను ఎలా కట్టడి...

గుంటూరు, ఏప్రిల్ 24చ (న్యూస్ పల్స్)రాజకీయాల్లో అధికారంలో ఉన్న వారు ఎపుడూ విపక్షాలకు కఠినాత్ములుగానే కనిపిస్తారు. రాజు చేతిలో అధికారం ఉంటుంది కాబట్టి ఆ కలవరం ఉండడం సాధారణమే కానీ మరీ ఏలిన వారిని పట్టుకుని ఏకంగా మమ్మల్ని చంపేస్తాడు బాబోయ్ అని ఏడుపులు లంకించుకోవడం మాత్రం కాస్తా ఓవర్ అనే చెప్పాలి. ఏది ఏమైనా ఏపీ రాజకీయాలే వెరైటీ కాబట్టి ఇవన్నీ కూడా ఆ కోణం నుంచి చూడాలేమో.ఆయనకు బీఫారం ఇచ్చి పార్టీ తరఫున వచ్చి ప్రచారం చేసి దేశంలోనే అత్యున్నత చట్ట సభలోకి పంపిస్తే తమ అధినేతే తనను చంపాలనుకుంటున్నాడు అని వైసీపీ ఎంపీ రఘురామ కృష్ణంరాజు రాగాలి తీయడమే అసలైన రాజకీయం. జగన్ తో తన ప్రాణాలకు ముప్పు ఉందని రఘురామ కృష్ణంరాజు అనడాన్ని ఎలా అర్ధం చేసుకోవాలో కానీ అది పూర్తి కామెడీగా ఉందని వైసీపీ నేతలు అంటున్నారు. ఏకంగా ప్రధాని ఆఫీస్ కే లేఖ రాసి మరీ జగన్ చంపేస్తాడు బాబోయ్ అంటూ రఘురామ కృష్ణంరాజు మొరపెట్టుకున్నారు. అంతకు ముందు తనకు వైసీపీ నేతల నుంచి ప్రాణ హాని ఉందని ఆయన సెక్యూరిటీని తెచ్చుకున్న సంగతి ఇక్కడ ప్రస్థావించాలి. సరే ఆయన కోరినవి ఒక ఎంపీగా కేంద్రం సమకూర్చినా ఆయన ఒక్కరికే ఎందుకు ఈ ప్రాణభయం అన్నది కూడా ఆరా తీస్తే బాగుంటుందేమో కదా.ఇక తెలుగుదేశం కూడా ఏమీ తక్కువ తినలేదు. ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ పోలీస్ ఉన్నతాధికారి వర్ల రామయ్యకు ప్రాణ హాని ఉందని నానా యాగీ చేస్తోంది. ఎందుకంటే వర్ల జగన్ ని తీవ్రంగా దూషిస్తున్నారుట. గట్టిగా విమర్శిస్తున్నారుట. అందువల్ల ఆయనకు రక్షణ కల్పించాలని టీడీపీ డిమాండ్ చేస్తోంది. ఎన్నో ఏళ్ళుగా పార్టీలో ఉంటూ జగన్ ని ఎప్పటికపుడు ఘాటు విమర్శలతో రెచ్చగొట్టే వర్లకు ఇపుడు హఠాత్తుగా ప్రాణ భయం ఎందుకు వచ్చిందో అర్ధం కానిదిలానే ఉందని అంటున్నారు.జగన్ ది ఏకంగా సొంత బాబాయ్ నే కొట్టే క్యాకరెక్టర్ అని టీడీపీ అనుకూల మీడియా వీలు దొరికినపుడల్లా ఒక్కటే ఊదరగొడుతుంది. జగన్ కి అసహనం వస్తే ఇంట్లో ఉన్న టీవీలనే బద్ధలు కొట్టేస్తారు అని మాజీ మంత్రి ఉమా మహేశ్వరరావు లాంటి వారు ప్రతీసారీ మీడియా ముందు చెబుతూంటారు. ఇపుడు వాటికి తోడు జగన్ తనకు గిట్టని వారిని చంపించేస్తాడు అన్నట్లుగా అటు రాజు గారు, ఇటు వర్ల ఆరోపణలు గుప్పిస్తున్నారు. నిజంగా జగన్ కి జరిగిన అన్యాయానికి ప్రతీకారమే తీసుకోవాల్సివస్తే రాజకీయాల్లోకి వచ్చి ప్రజల మధ్యన ఎందుకు ఉంటాడు అన్నది కొందరి వాదన. అదే సమయంలో జగన్ ని అకారణంగా రెండు పార్టీలు కలసి జైలులో పెట్టించిన నాడే ఆయన వారిని టార్గెట్ చేయలేదు రాజకీయంగానే ఎదుర్కొన్నారని వైసీపీనేతలు గుర్తు చేస్తున్నారు. జగన్ అంటే జనాలకు ఒక మంచి అభిప్రాయం ఉంది. దాన్ని తుడిచిపెట్టేందుకే ఈ రకమైన చవకబారు ఆరోపణలు చేస్తున్నారు అని వారు అంటున్నారు. మొత్తానికి జగన్ విపక్షాలకు అరవీర భయంకరుడుగా కనిపించడం విడ్డూరమేమీ కాదని ఏపీ రాజకీయాలను స్టడీ చేసే వారు చెప్పే మాట.

# ఆర్జీవీ సెటైర్లతో ఇబ్బందులే

గుంటూరు, ఏప్రిల్ 24, (న్యూస్ పల్స్)నారా లోకేష్. తండ్రి చాటు రాజకీయ నేతగా గుర్తింపు తెచ్చుకున్నారు. చంద్రబాబుకే స్వయం ప్రకాశం లేదని ప్రత్యర్థులు విమర్శిస్తున్న నేపథ్యంలో ఆయన చాటులో ఉన్న చినబాబును చీకటి లోకేశంగానే పేర్కొంటూ పార్టీ సీనియర్లు కూడా గుసగుసలు పోతారు. ఇక లోకేష్ మీద తెలుగు తమ్ముళ్ళ స్థూలాభిప్రాయం ఏంటన్నది ఆ పార్టీ ఏపీ ప్రెసిడెంట్ అచ్చెన్నాయుడు ఒక వీడియో ద్వారా బాగా విడమరచి చెప్పేశారు. దాంతోనే చిన్నబుచ్చుకుని చినబాబు తెగ ఫీల్ అవుతున్న వేళ వివాదాస్పద దర్శకుడు ఆర్జీవీ అనబడే రామ్ గోపాల్ వర్మ సడెన్ గా కెలికేశారు. ఇది ఎలా ఉంది అంటే మూలిగే నక్క మీద తాటిపండు పడినట్లే అంటున్నారు సొంత పార్టీలోనే.ఇపుడు ఎటు చూసినా వైరస్ ల కాలం. బయట ప్రపంచాన్ని కరోనా వైరస్ పట్టి పీడిస్తోంది. దాంతో క్యాచీగా ఉంటుందనో ఏమో కానీ తన సినిమాటిక్ లాంగ్వేజ్ ని ఉపయోగించి మరీ లోకేష్ ని టీడీపీకి పట్టిన అతి పెద్ద వైరస్ గా ఆర్జీవీ తనదైన ట్వీట్లతో పోల్చేశారు. లోకేష్ వైరస్ టీడీపీని వీడిపోవాలంటే తారక్ 9999 అనే మందు కూడా ఉందని చెబుతూ జూనియర్ ఎన్టీయార్ ఒక్కడే టీడీపీకి బహు మొనగాడు అని రామూయిజాన్ని, అసలు నిజాన్ని చెప్పేశారు. లోకేష్ ని వదిలించుకుని అర్జంటుగా జూనియర్ ని పార్టీలో కి తీసుకువస్తేనే ఆ పార్టీ బతికి బట్టకడుతుందని ఆర్జీవీ తమ్ముళ్ళకు అలా గీతోపదేశం చేశారు.అసలే అచ్చెన్న వీడియోతో టీడీపీలో చిచ్చు రాజుకుంది. లోకేష్ సరిగ్గా ఉంటేనా అంటూ అచ్చెన్న దీర్ఘాలు తీస్తూ చేసిన కామెంట్లే హై కమాండ్ తలకు బొప్పి కట్టేలా ఉన్నాయి. దాంతో టీడీపీలోనే లోకేష్ పట్ల ఏ మాత్రం గురి లేదన్న సంగతి లోకానికి తెలిసిపోయింది. ఇలా పీక్కో లేక లాక్కోలేక చస్తూంటే రామూయిజాలు ఇపుడు అవసరమా అంటున్నారు తమ్ముళ్ళు. ఇక ఆర్జీవీ చెప్పిన దాని మీద టీడీపీలో కూడా మద్దతు కొంత మంది నుంచి రావడం విశేషం.

# పుట్టా...ఇక దూరమే

కడప, ఏప్రిల్ 24, (న్యూస్ పల్స్)పుట్టా సుధాకర్ యాదవ్. టీడీపీలో కీలక నాయకుడిగా అతితక్కువ సమయంలోనే ఎదిగిన నేత. పార్టీలో మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు, సెకండ్ రేంజ్ నేతగా ఉన్న యనమల రామకృష్ణుడుకు స్వయంగా వియ్యంకుడు అయిన.. పుట్టా.. ఇప్పటికి రెండు ఎన్నికల్లో పోటీ చేసి.. మైదుకూరు నుంచి ఓడిపోయారు. అయినప్పటికీ.. ఆయన రాజకీయ హవా ఏమాత్రం తగ్గలేదు. గతంలో టీటీడీ చైర్మన్‌గా వ్యవహరించారు కూడా. ఇక, వైసీపీ సర్కారుకు మైదుకూరులో చుక్కలు చూపించారు. ఇటీవల జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో మైదుకూరు మునిసిపాలిటీలో.. టీడీపీని గెలుపు గుర్రం వరకు తీసుకువెళ్లారు. వాస్తవానికి రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ ఘోరంగా ఓడిపోయినా.. కీలక నేతలు ఎవరూ కూడా పార్టీని పట్టించుకున్నా.. పట్టించుకోకపోయినా.. రెండే రెండు జిల్లాల్లో పార్టీ దూకుడుగాముందుకు సాగింది. వాటిలో అనంతపురం తాడిపత్రి మునిసిపాలిటీ ఒకటి కాగా, మైదుకూరు రెండోది. తాడిపత్రి మునిసిపాలిటీని జేసీ వర్గం తన ఖాతాలో వేసుకుంది. అయితే.. మైదుకూరు విషయంలో మాత్రం ఆది నుంచి మంచి పట్టుతో ఉన్న పుట్టా సుధాకర్ యాదవ్ ఇక్కడ గెలిచిన కౌన్సిలర్లను.. సైతం.. దూరంగా తీసుకువెళ్లి.. క్యాంపులు పెట్టి.. మునిసిపాలిటినీ దక్కించుకునేందుకు ప్రయత్నించారు. దీనికి గాను భారీ ఎత్తున ఖర్చు కూడా చేశారని ప్రచారం జరిగింది. అయితే.. చివరి నిముషంలో మాత్రం పుట్టా సుధాకర్ యాదవ్ చేతులు ఎత్తేశారు. ఇక్కడ ఎక్స్ అఫీషియో.. ఓట్లు సహా సీపీఎం అభ్యర్థిని ఆయన కాపాడుకోలేకపోయారు. దీంతో వైసీపీ ఇక్కడ పాగా వేసింది. దీంతో అప్పటి నుంచి పుట్టా సుధాకర్ యాదవ్ ఎక్కడా అడ్రస్ లేకుండా పోయారనే వాదన వినిపిస్తోంది. ఇటీవల తిరుపతి ఎన్నికల ప్రచారంలో కనిపిస్తారని.. చంద్రబాబు సైతం ఆయనకు ఆహ్వానం పంపారని ప్రచారం జరిగింది. కానీ, ఆయన జాడ తిరుపతిలో కనిపించలేదు. తిరుపతిలో యాదవ వర్గం ఓట్లు ఎక్కువగా ఉండడంతో బాబు యనమల, పుట్టా సుధాకర్ యాదవ్‌ను వెళ్లి ప్రచార బాధ్యతలు చూడమని చెప్పారు. యనమల తిరుపతిలో మకాం వేసి.. టీడీపీ శ్రేణులను ముందుకు నడిపిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన వియ్యంకుడిగా.. పుట్టా సుధాకర్ యాదవ్ కూడా వస్తారని .. అనుకున్నారు. కానీ, పుట్టా ఎక్కడా కనిపించలేదు. దీనిని బట్టి వచ్చే ఎన్నికల వరకు ఇక, ఆయన జాడ కనిపించకపోవచ్చునే ప్రచారం మైదుకూరులో సాగుతుండడం గమనార్హం. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# కరోనా ఆత్మహత్య

విజయవాడ కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం పెద్దఆవుటపల్లిలో కరోనా మహమ్మారి సోకి తగ్గడనే భయంతో ఓ వ్యక్తి బలవర్మరణానికి పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన రామనబోయిన వెంకట లక్ష్మణరావు అనే వ్యక్తి గత మూడు రోజులు క్రితం అనారోగ్యంగా ఉండడంతో కోవిడ్ టెస్ట్ చేయించాడు. రిపోర్టులో పాజిటివ్ రావడంతో హోమ్ ఐసోలేషన్ లో చికిత్స పొందుతున్నాడు. అయితే గత రాత్రి కరోనా వైరస్ వల్ల శ్వాస తీసుకోవడంలో కొంత ఇబ్బంది పడడంతో వైరస్ బారినుండి బయటపడలేనని మనస్తాపానికి గురై తెల్లవారుజామున ఇంటి ఆవరణలో ఉన్న కుండీలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయాన్నే లేచి కుటుంబ సభ్యులు చూడగానే మృతదేహం కుండీలో తేలడంతో పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఆత్కూరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మానవత్వం చాటుకున్న ఆత్కూరు ఎస్.ఐ జి.శ్రీనివాసరావు కుండీలో ఉన్న మృతదేహాన్ని బయటకు తీసేందుకు కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు భయంతో ముందుకు రాకపోవడంతో ఆత్కూరు ఎస్.ఐ శ్రీనివాసరావు,పోలీస్ సిబ్బంది స్వయంగా పీపీఈ కిట్లు ధరించి మృతదేహాన్ని బయటకు తీసి విజయవాడ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. లక్ష్మణరావు మృతితో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. ఆత్కూరు ఎస్.ఐ శ్రీనివాసరావు ప్రాణాలకు తెగించి తన సిబ్బంది సాయంతో మృతదేహాన్ని హాస్పిటల్ తరలించడాన్ని గ్రామస్తులు అభినందించారు.

## ఎస్సైను హతమార్చిన మావోయిస్టులు

బీజాపూర్ చత్తీస్ ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు రెచ్చిపోయారు. గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాలనార్ వద్ద మూడు రోజుల క్రితం కిడ్నాప్ చేసిన తాతి మురళి అనే పోలీసు ఎస్సైని ని పుల్సుమ్ పారా వద్ద మావోయిస్టు హత్య చేసారు. తరువాత మృతదేహాన్ని రోడ్డుపై పడవేసారు. మృతదేహంపై బస్తర్ డివిజన్ కమిటీ పేరుతో లేఖ వదిలిపెట్టి వెళ్లారు. మృతుడు ఎస్సై మురళి 2006 సమయం లో సల్వా జుడుం నుండి 2021 డీఆర్జీ పోలీసు శాఖలో పనిచేస్తూ ఛత్తీస్ ఘడ్ లోని పలు ఆదివాసీ గ్రామాలలో అమాయక ఆదివాసీ గిరిజనులను పలు హత్య చేసిన ఘటనలతో పాటు మహిళలను అత్యాచారం చేసాడనిమావోయిస్టులు ఆరోపించారు. అతనికి పలుమార్లు హెచ్చరికలు కూడా చేశామని అన్నారు. అయినా అతని ప్రవర్తన మార్చుకోకపోవడంతో ప్రజాకోర్టు నిర్వహించి చంపామని మావోయిస్టులు మృతదేహం వద్ద లేఖ వదలి పెట్టి వెళ్లారు. మూడు రోజులుగా మురళి ఆచూకీ కోసం గోండ్వానా సమితి వారు,మురళి బంధువులు మావోయిస్టులకు మురళిని విడిచిపెట్టమని కోరిన సంగతి తెలిసిందే.

## అగ్నిప్రమాదంలో 17 పూరిళ్లు దగ్ధం..

శ్రీకాకుళం శ్రీకాకుళం జిల్లాలోని లావేరు మండలం అదపాకలో భారీ అర్ధరాత్రి అగ్నిప్రమా దం చోటు చేసుకుంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల 17 పూరిళ్లు దగ్ధమ య్యాయి. ఈ అగ్నిప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవ డంతో బాధితులు ఊపిరి పీల్చుకు న్నారు. అక్కడున్న స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బంది సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. అగ్నికి 17 పూరిళ్లు ఆహుతి కావడంతో బాధితులు సర్వం కోల్పోయామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో భారీగా ఆస్తినష్టం జరిగిందని, ప్రభుత్వ మే తమని ఆదుకోవాలని వేడుకుంటు న్నారు. తమ పూరిళ్లు మంటల్లో కాలిబూడిద కావడంతో బాధితులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# మాస్కులు ధరించండి

నర్సాపురం కరోనా విజృంభిండటంతో పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం లోని అపార్ట్ మెంట్ వాసులు మార్కెట్ లోని వ్యాపారస్తులు లు, దేవాలయాలు, కళ్యాణ మండపాలు, కాలేజీలు, స్కూల్స్ వద్ద కరోనా వైరస్ హెచ్చరిక బ్యానర్లు దర్శనమిస్తున్నాయి. మాస్కు ధరించకుండా వచ్చేవారిని దూరం పెడుతూ తప్పనిసరిగా మాస్కులు ధరించాలని చెబుతున్నారు. పట్టణంలోని పోలీసు వారి విజ్ఞప్తి మేరకు ప్రతి చోట తప్పనిసరిగా మార్పు ధరించాలని భౌతిక దూరం పాటించాలని హెచ్చరిక బ్యానర్లు దర్శనమిస్తున్నాయి.

# మళ్లీ టీడీపీ గూటికి పాలేటీ



ఒంగోలు, ఏప్రిల్ 24, (న్యూస్ పల్స్)డీపీ మాజీ నాయకుడు, ఆ పార్టీ నుంచి పలుమార్లు గెలిచి.. గతంలో మంత్రిగా కూడా పనిచేసిన పాలేటి రామారావు.. ప్రస్తుతం వైసీపీలో ఉన్నారు. అయితే.. ఇక్కడ రాజకీయాలు ఆయనకు నచ్చడం లేదని.. తనపై ఆధిపత్య ధోరణి కొనసాగుతోందని భావించిన ఆయన తిరిగి.. తన పాత గూటికి చేరిపోవడం ఖాయమైనట్టే తెలుస్తోంది. దీనివెనుక ఏం జరిగింది? పాలేటి రామారావు ఎందుకు తిరిగి టీడీపీలోకి రావాలని అనుకుంటున్నారు? అనే విషయాలు ఆసక్తిగా మారాయి. గత ఎన్నికల్లో టీడీపీ ఘోర పరాజయం తర్వాత.. చీరాల నుంచి గెలిచిన కరణం బలరామకృష్ణమూర్తి.. వ్యాపారాలు, కుమారుడి రాజకీయ భవిష్యత్తు తదితర విషయాల నేపథ్యంలో ఆయన అనూహ్యంగా వైసీపీకి మద్దతు దారుగా మారారు. ఆయనకు స్నేహితుడైన పాలేటి రామారావు కూడా టీడీపీని వీడి వైసీపీ గూటికి చేరుకున్నారు. నాడు ఆమంచికి వ్యతిరేకంగా ఉన్న ఎమ్మెల్సీ పోతుల సునీత, ప్రస్తుత చీరాల ఇన్‌చార్జ్ యెడం బాలాజీ ఇలా చాలా మంది టీడీపీలో కలిసి కట్టుగా పనిచేశారు. ఆ తర్వాత కరణంతో పాటు వీళ్లంతా ( యెడం బాలాజీ మినహా ) పార్టీ మారిపోయారు. ఇలా పార్టీ మారడం వెనుక ఎంతైనా తనకు కూడా గుర్తింపు ఉంటుందని భావించారు. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా పోయింది. దీంతో పాలేటి రామారావు తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారు. ముఖ్యంగా తనకు విలువ లేకుండా పోవడం.. తన అనుచరులకు కూడా ఆయన ఏమీ చేయలేకపోతుండడం వంటి పరిణామాలు ఎదురవుతున్నాయి. పాలేటి రామారావు వైసీపీలో ఉండి ప్రయోజనం లేదని గుర్తించారు. రెండుసార్లు చీరాల ఎమ్మెల్యేగా ఎన్నికైన పాలేటి రామారావు మధ్యలో తర్వాత ప్రజారాజ్యం పార్టీలోకి వెళ్లారు. ఆ తర్వాత.. మళ్లీ వైసీపీ గూటికి చేరారు. అయితే.. అక్కడ కూడా ఆశించిన విధంగా గుర్తింపు లభించక పోవడంతో ఆయన మళ్లీ టీడీపీలోకి చేరుకున్నారు. మళ్లీ గత ఎన్నికల తర్వాత.. కరణంతో కలిసి.. వైసీపీ పంచన చేరారు. అయితే.. ఇప్పుడు చీరాలలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, ఆయనకు ఎదురవుతున్న పరాభవాలు కారణంగా.. తిరిగి పాలేటి రామారావు టీడీపీ వైపు చూస్తున్నారనే టాక్ వినిపిస్తుండడం గమనార్హం. కరణం దెబ్బకు ఎమ్మెల్సీగా ఉన్న పోతుల సునీతే కక్కలేక మింగలేక అసంతృప్తితో రగులుతున్నారు. ఇక ఏ పదవి లేని పాలేటిని మాత్రం అక్కడ ఎవ్వరు పట్టించుకునే వాళ్లుంటారు. ఈ నేపథ్యంలోనే తాను వైసీపీలో కొనసాగినా ప్రయోజనం లేదని పాలేటి రామారావు నిర్ణయించుకున్నారు. మరోవైపు.. ప్రస్తుతం చీరాలలో టీడీపీ నాయకత్వ కొరత ఎదుర్కొంటోంది. యెడం బాలాజీ ఇన్‌చార్జ్‌గా ఉన్నా ఆయన సామర్థ్యంపై నమ్మకం లేదు.. అలాగనీ అక్కడ గత్యంతరం లేకే ఆయన్ను కంటిన్యూ చేస్తోన్న పరిస్థితి. ఈ క్రమంలో ఇప్పుడు కనుక టీడీపీలోకి వస్తే.. తిరిగి తాను పట్టు సాధించేందుకు అవకాశం ఉంటుందని పాలేటి రామారావు భావిస్తున్నారు. అదే సమయంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తను ప్రత్యామ్నాయంగా మారేందుకు సైతం అవకాశం ఉంటుందని అంచనా వేసుకుంటున్నారు. మరి పాలేటి రామారావు కొత్త రాజకీయం ఎలా మారుతుందో ? చూడాలి.

# విధి పగబట్టింది... అనాధలుగా మారిన చిన్నారులు..

**పిడుగు పాటుకు తల్లి మృతి..5 ఏళ్ల కిందట గుండెపోటుతో తండ్రి మృతి...**

నందికొట్కూరు ఏప్రిల్ 24 విధి ఆడిన వింత నాటకంలో అనాధలుగా మారిన చిన్నారులు.. చిన్న కుటుంబం చింతలేని కుటుంబం. కాయ కష్టం మీద ఇద్దరూ పిల్లలను చదివించుకుంటూ ఏంతో సంతోషంగా అన్యోన్యంగా జీవిస్తున్న కుటుంబంపై విధి పగబట్టింది. 5 ఏళ్ల కిందట కుటుంబ పెద్దను కోల్పోయింది. గత విషాద ఛాయలు మరువకముందే శుక్రవారం మరో విషాదం చోటు చేసుకుంది. భర్తను కోల్పోయి ఇద్దరు పిల్లలే సర్వస్వం అని కూలీనాలీ చేసుకుంటూ ప్రశాంతంగా జీవిస్తున్న తరుణంలో పిడుగు రూపంలో ఇద్దరు పిల్లలను అనాధలుగా మార్చింది. నందికొట్కూరు మండలం నాగటూరు గ్రామానికి చెందిన శాంత కుమారి ( 26) శుక్రవారం పిడుగు పాటుకు మృతి చెందింది. గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నాగటూరు గ్రామానికి చెందిన శాంత కుమారి కి అదే గ్రామానికి చెందిన వెంకట స్వామితో 10 ఏళ్ల కిందట వివాహమైంది. వీరికి ఇద్దరు సంతానం . సందేశ్ 4 తరగతి, సౌమ్య 2 తరగతి చదువుతున్నారు. ఏంతో సంతోషంగా జీవిస్తున్న తరుణంలో 5 ఏళ్ళ క్రితం కుటుంబ పెద్ద వెంకట స్వామి గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ పెద్దది క్కును కోల్పోయిన ప్పటికి కూ లి పనులు చేస్తూ ఇద్దరు పిల్లలను చదివిస్తూ కుటుంబాన్ని పోషించు కుం టుంది. ఎప్పటిలాగే శుక్ర వారం వ్యవసాయ పనులకు బోల్లవరం గ్రామానికి కూలి పనులకు వెళ్ళింది. సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో పిడుగు పాటుకు గురై శాంతకుమారి అక్కడికక్కడే మృతిచెందింది. తల్లిదండ్రులు ఇద్దరు మృతి చెందడంతో పిల్లలు అనాధలుగా మిగిలారు. శాంత కుమారి మరణ వార్త సమాచారం తెలుసుకున్న నాగటూరు గ్రామంలో విషాఛాయలు అలుముకున్నాయి. పిల్లల పరిస్థితి చూచిన గ్రామస్తులు కంట తడి పెట్టుకున్నారు.

# కర్ఫ్యూలో తిరుగుతున్నారా.. ఇవి కంపల్సరీ

విజయవాడ, ఏప్రిల్ 24, (న్యూస్ పల్స్)దేశవ్యాప్తంగా కరోనా పంజా విసురుతోంది. కేసుల సంఖ్య భారీగా పెరుగుతోంది.. ఈ క్రమంలో కొన్ని రాష్ట్రాల్లో రాత్రి కర్ఫ్యూ విధించారు. కొన్నిచోట్ల లాక్‌డౌన్ పరిస్థితులు ఉన్నాయి. ఇప్పటికే తెలంగాణతో పాటూ తమిళనాడు, కర్ణాటకలో కూడా ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఏపీలో కూడా రాత్రి కర్ఫ్యూ విధించారు.. శనివారం నుంచి ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు అత్యవసర సేవలు మినహా మిగిలినవి ఏవీ పని చేయవు. దుకాణాలు, ప్రజా రవాణా, షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లను మూసి వేయనున్నారు. కర్ఫ్యూ నుంచి ఫార్మసీలు, ల్యాబ్‌లు, మీడియా, పెట్రోల్ బంక్‌లు, శీతల గిడ్డంగులు, గోదాములు, అత్యవసర సర్వీసులకు ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లే రోగులకు ఎలాంటి ఆంక్షలు ఉండవు. ఇక ఇతర ప్రాంతాల నుంచి ఏపీకి వచ్చే ప్రయాణికుల్లో ఆందోళన మొదలైంది. ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటూ పొరుగున ఉన్న చెన్నై, బెంగళూరు నుంచి వచ్చే వారికి అనుమానాలు ఉన్నాయి. ఏపీ ప్రభుత్వం, పోలీసులు దీనిపై క్లారిటీ ఇచ్చారు. కర్ఫ్యూ టైమ్‌లో ఏపీకి వస్తే ప్రయాణానికి సంబంధించిన టికెట్ చూపిస్తే ఇళ్లకు వెళ్లనిస్తామని పోలీసులు చెబుతున్నారు. వారని పికప్ చేసుకునేందుకు వెళ్లే వారు సైతం తమ బంధువులు, స్నేహితుల ప్రయాణానికి సంబంధించిన టికెట్స్ చూపిస్తే చాలు. ఒకవేళ ఎవరైనా హెల్త్ ఎమర్జెన్సీతో సొంత వాహనాల్లో వస్తే డాక్టర్ ఇచ్చిన రిపోర్ట్స్ చూపిస్తే సరిపోతుంది.

# టీడీపీలో 23పై మీమ్స్

విజయవాడ, ఏప్రిల్ 24, (న్యూస్ పల్స్)టీడీపీకి 23 టెన్షన్ వెంటాడుతోందా.. వరుసగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే పరిస్థితి అలాగే ఉంది. ఈ నంబర్ చెబితే చాలు కొత్త లాజిక్ తెరపైకి వచ్చింది. సోషల్ మీడియాలో కూడా ఆసక్తికరంగా చర్చ జరుగుతోంది.. కొందరు సెటైర్లు పేలుస్తున్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పటి నుంచి తాజాగా ధూళిపాళ్ల నరేంద్ర వరకు వరుసగా జరుగుతున్న పరిణామాలను గుర్తు చేస్తున్నారు. ఈ 23 గోలేంటి బాబోయ్ అంటూ తెలుగు తమ్ముళ్లు, పార్టీ నేతలు తెగ టెన్షన్ పడిపోతున్నారు. దీనికి తోడు 23 సెంటిమెంట్‌పై వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి సెటైరికల్ ట్వీట్ చేశారు. క్యాలెండర్‌లో 23ను బ్యాన్ చేయాలన్నారు. సోషల్ మీడియాలో ఈ 23 సెంటిమెంట్‌పై చర్చ జరుగుతోంది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వైఎస్సార్‌సీపీ నుంచి 23మందిని టీడీపీలో చేర్చుకున్నారు. 2019 ఎన్నికల ఫలితాలు మే 23న రాగా.. ఆ పార్టీ నుంచి 23మంది గెలిచారు. అప్పటి నుంచి ఈ సెంటిమెంట్ వెంటాడుతోంది.. తమ పార్టీ నుంచి 23మందిని చంద్రబాబు లాగేసుకున్నారని.. అందుకే ఆ పార్టీకి 23మంది ఎమ్మెల్యేలు గెలిచారని అప్పుడు వైఎస్సార్‌సీపీ సెటైర్లు పేల్చింది. ఏకంగా జగన్ కూడా దేవుడి స్క్రిప్ట్ అంటూ టీడీపీకి చురకలు అంటించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలు కూడా మార్చి 23న మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. టీడీపీకి ఘోర పరాజయం ఎదురైంది.. అనంతపురం జిల్లా తాడిపత్రి మున్సిపాలిటీ మినహా అన్ని స్థానాల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించింది. సీన్ కట్ చేస్తే చంద్రబాబుకు అమరావతి అసైన్డ్ భూముల విషయంలో సీఐడీ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే..

అప్పుడు కూడా విచారణకు 23న హాజరవ్వాలని కోరారు.. కానీ హైకోర్టు స్టే ఇచ్చింది. ఇక టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రను ఏసీబీ ఏప్రిల్ 23న అరెస్ట్ చేసింది. సంగం డైరీలో అక్రమాలు జరిగాయనే ఫిర్యాదుతో అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చగా 14 రోజుల రిమాండ్ విధించడంతో జైలుకు తరలించారు. ఇలా అప్పటి నుంచి ఇప్పటి వరకు చూస్తే టీడీపీని 23 సెంటిమెంట్ వెంటాడుతోంది. సోషల్ మీడియాలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు కూడా సెటైర్లు పేలుస్తున్నారు

# 12 వారాల తర్వాత రెండో డోసు 80 శాతం రక్షణ



న్యూఢిల్లీ ఏప్రిల్ 24 కరోనా వ్యాక్సిన్ రెండో డోసు ఎప్పుడు తీసుకోవాలి? ప్రస్తుతం వ్యాక్సినేషన్ ప్రక్రియ జోరుగా నడుస్తున్న సమయంలో ఈ ప్రశ్నకు సమాధానం తెలుసుకోవడం చాలా అవసరం. రెండో డోసు ఎప్పుడు తీసుకుంటే ఏం జరుగుతుంది? అసలు రెండో డోసు తీసుకున్న తర్వాత కూడా కరోనా వచ్చే అవకాశం ఉందా? వస్తే దాని తీవ్ర ఎలా ఉంటుంది? అన్న దానిని పరిశీలిస్తే ..పరిశోధనల ఫలితాలు రెండో డోసును 4 నుంచి 8 వారాల మధ్య ఎప్పుడైనా తీసుకోవచ్చని చెబుతున్నాయి. కానీ 4 నుంచి 12 వారాలు ఎందుకు? దీనికి బలమైన కారణమే ఉంది. అది తెలుసుకోవాలంటే అసలు వ్యాక్సిన్ కరోనా నుంచి మనకు అందించే రక్షణ గురించి తెలుసుకోవాలి. వ్యాక్సిన్ వల్ల మనకు రెండు రకాలుగా రక్షణ కలుగుతుంది. సామర్థ్యం రకం 1: స్వల్ప/మోస్తరు స్థాయి కొవిడ్ నుంచి వ్యాక్సిన్ ఎంత రక్షణ కల్పిస్తుంది. సామర్థ్యం రకం 2: తీవ్రమైన అస్వస్థత (హాస్పిట్‌లో చేరాల్సి రావడం లేదా మరణం) విషయంలో ఎంత రక్షణ కల్పిస్తుంది. సహజంగానే రెండోదే మనల్ని ఎక్కువగా భయపెడుతుంది. అయితే దీని విషయంలో పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పరిశోధనలు చెబుతున్నాయి. తొలి డోసు తీసుకున్న 21 రోజుల తర్వాత రెండో డోసు తీసుకుంటే తీవ్రమైన అస్వస్థతకు గురయ్యే అవకాశమే లేదని పరిశోధనలు తేల్చాయి. అంటే 21 రోజుల తర్వాత రెండో డోసు తీసుకుంటే కరోనా కారణంగా మీరు హాస్పిట్‌లో చేరాల్సిన అవసరం దాదాపు రాదు. కానీ స్వల్ప నుంచి మధ్యస్థ స్థాయి కరోనా బారిన పడే అవకాశం మాత్రం 35 శాతం వరకు ఉంటుంది. అంటే తొలి రకం నుంచి మనకు 65 శాతం రక్షణే లభిస్తుంది.

# పరీక్షలను రద్దు చేయండి

**పై తరగతులకు ప్రమోట్ చేయండి**

**- ఏఐఎస్ఎఫ్**

కదిరి కరోనా వ్యాప్తి విజృంభిస్తున్న తరుణం లో 10 వ తరగతి, ఇంటర్మీడియట్ ఇతర తరగతుల పరీక్షలను రద్దు చేసి పై తరగతులకు ప్రవెూట్ చేయాలని కదిరిలోని ఏఐఎస్ఎఫ్ సభ్యులు డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా, కదిరి టౌన్ కార్యాలయంలో ఏఐఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ను, ఆరోగ్య శ్రేయస్సు దృష్ట్యా పదోవ తరగతి మరియు ఇంటర్మీడియట్, ఇతర తరగతుల పరీక్షలను రద్దు చేసి విద్యార్థులను పై తరగతులకు ప్రమోట్ చేయాలని డిమాండ్ చేశారు, కరోనా మహమ్మారి రెండవ దశ లో ఉధృతంగా వ్యాప్తి చెందుతున్న తరుణంలో ఒకటో తరగతి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు మాత్రమే విద్యా సంవత్సరం సెలవులు ప్రకటించి ఇతర తరగతులకు ఎందుకు సెలవులు ప్రకటించలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, విద్యార్థులు పరీక్షలు రాయాలంటే ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వెళ్లి పరీక్షలు రాయాలంటే ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని విద్యార్థులు భయాందోళనలతో పరీక్షలు రాసే పరిస్థితులు ఏర్పడతాయి అన్నారు, విద్యార్థులకు పరీక్షల సమయంలో జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, కరోనా మహమ్మారి వ్యాప్తి లోను పరీక్షలు పెట్టి తీరుతామని ఒంటెద్దు పోకడలతో, ఏకపక్ష నిర్ణయాలతో అభం శుభం తెలియని విద్యార్థుల జీవితాలతో చెలగాటం మాడితే ఊరుకోబోమని హెచ్చరించారు, ఇప్పటికే పలు విద్యాసంస్థలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కరోనా బారినపడి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న సంగతి రాష్ట్రప్రభుత్వం గుర్తుపెట్టుకోవాలని అన్నారు, ఒకే చోట ఒకే స్కూలు ఒకే తరగతి లో ఉన్న విద్యార్థులే కరోనా బారిన పడుతూ ఉంటే వివిధ ప్రాంతాల నుండి ఒక తరగతి రూమ్ లో చేరి పరీక్షలు వ్రాయడం అంటే అనేక మంది విద్యార్థులు భయాందోళనకు గురై పరీక్షలకు సైతం గైర్హాజరయ్యే పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు, అలాంటి పరిస్థితుల్లో విద్యార్థులకు ఒక విద్యసంవత్సరం వృధా అవుతుందని అన్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన మొండి వైఖరి నిర్ణయాన్ని ఉపసంహరించుకుని విద్యార్థుల ఆరోగ్య శ్రేయస్సును,భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పదోవ తరగతి మరియు ఇంటర్మీడియట్ ఆపై తరగతుల పరీక్షల అన్నిటిని రద్దు చేసి పై తరగతులకు ప్రమోట్ చేయాలని డిమాండ్ చేశారు.

## వినూత్నంగా కరోనా అవగాహన

చిత్తూరు రాష్ట్రంలో అంతకంతకు పెరుగుతున్న కరోనా కేసులను కట్టడి చేసేందుకు అదికారులు వినూత్న ఆలోచనలను ఆచరణలో పెడుతున్నారు. చిత్తూరు జిల్లాలో కరోనాపై పోలీసులు,జిల్లా అదికారులు ఓ వినూత్న అవగాహనా కార్యక్రమాన్ని చేపట్టారు. ఏకంగా నరకలోకం నుండి యముడు యమభటులు అన్ని వీధుల్లో సంచరిస్తూ ఎవరైనా ఇంటి నుండి బయటి వచ్చి నిబందనలు పాటించకుంటే తక్షణమే యమలోకానికి తీసుకుపోతామని కరోనా పై పోలీసులు ఓ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. తిరుపతి మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీసులు యముడి వేషదారణలో ఉన్న వ్యక్తితో ప్రజల్లో కరోనా జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మాస్కు లేకుండా వచ్చిన వారిని హెచ్చరించిన యముడు ... జగ్రత్తలు పాటించకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని సూచించాడు. జిల్లాలో కరోనాను తరిమికొట్టేందుకు ప్రజలు సహకరించాలని అదికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వెంకన్న దర్శనంపై కరోనా ప్రభావం

తిరుమల..తిరుమల శ్రీవారి ఆలయం పై కరోనా ప్రభావం పడింది. దేశవ్యాప్తంగా కేసుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో టిటిడి జారీచేసే టికెట్లను కుదించింది. ఇప్పటికే తిరుపతిలో జారీచేసే సర్వ దర్శనం టోకెన్లు ఈనెల 11న రద్దుచేయడం జరిగింది. ఇక శ్రీవారి దర్శనం కోసం ఆన్లైన్లో జారీచేసే 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కూడా కుదించే విధంగా టిటిడి అడుగులు వేస్తోంది. కలియుగ వైకుంఠమైన తిరుమల కొండపై కరోనా ప్రభావం పడింది. దేశవ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో తిరుమల శ్రీవారిని దర్శించుకునే భక్తుల సంఖ్య క్రమ క్రమంగా తగ్గుతూ వస్తుంది. తిరుమల శ్రీవారి ఆలయ పవిత్రతను, భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతిరోజు ఆఫ్ లైన్ ద్వారా 20 నుండి 22 వేల జారీచేసే సర్వ దర్శనం టైం స్లాట్ టోకెన్లను ఇప్పటికే పూర్తిగా నిలిపివేసింది టిటిడి ప్రస్తుతం ఆన్ లైన్ ద్వారా 30 వేల 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన భక్తులు మాత్రమే శ్రీవారి దర్శనానికి అనుమతిస్తుంది. అలాగే విఐపి బ్రేక్ మరియు సుపథం ఎంట్రన్స్ ద్వారా మరో ఐదు వేల మంది భక్తులను శ్రీవారి దర్శనానికి అనుమతిస్తోంది. దీంతో లక్షల సంఖ్యలో భక్తులతో కళకళలాడే తిరుమలగిరులు వెలవెలబోతోంది. ప్రస్తుతం ఆన్ లైన్ ద్వారా 30 వేల ప్రత్యేక ప్రవేశ టికెట్లను కలిగిన భక్తులు కూడా కరోనా దాటికి భయపడి తిరుమల శ్రీవారి దర్శనానికి రావటానికి భయపడుతున్నారు. దీంతో మొన్నటి రోజున కేవలం 16 వేల మంది భక్తులు మాత్రమే తిరుమల శ్రీవారిని దర్శించుకున్న పరిస్థితి వుంది. మరోపక్క రోజురోజుకు కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో మే నెల కు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను కూడా కుదించే విధంగా టిటిడి అడుగులు వేస్తోంది. కేవలం రోజుకు 15 వేల మంది భక్తులు మాత్రమే కోవిడ్ నిబంధనలు పాటిస్తూ శ్రీవారి దర్శనానికి అనుమతించే విధంగా చర్యలు చేపట్టనున్నారు టిటిడి అధికారులు.

## కరోనా భయంతో ప్రాణాలు తీసేసుకుంటున్నారు

విజయవాడ, ఏప్రిల్ 24, (న్యూస్ పల్స్)కృష్ణాజిల్లాలో దారుణం జరిగింది. కరోనా తగ్గదనే భయంతో ఓ వ్యక్తి ప్రాణాలు తీసుకున్నాడు. ఉంగుటూరు మండలం పెద్ద ఆవుటపల్లికి చెందిన రామనబోయిన వెంకట లక్ష్మణరావు అనే వ్యక్తికి మూడు రోజులు క్రితం అనారోగ్యంగా ఉండడంతో కొవిడ్ టెస్ట్ చేయించాడు. రిపోర్టులో పాజిటివ్ రావడంతో హోమ్ ఐసోలేషన్‌లో చికిత్స పొందుతున్నాడు. గత రాత్రి వైరస్ వల్ల శ్వాస తీసుకోవడంలో కొంత ఇబ్బంది పడడంతో వైరస్ బారి నుంచి బయటపడలేనని భయపడ్డాడు. తెల్లవారుజామున ఇంటి ఆవరణలో ఉన్న నీటి సంపులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం కుటుంబ సభ్యులు చూడగానే మృతదేహం సంపులో తేలడంతో పోలీసులకు సమాచారం అందించారు. ఆత్కూరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని బయటకు తీసేందుకు కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు భయంతో ముందుకు రాకపోవడంతో ఆత్కూరు ఎస్.ఐ శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది పీపీఈ కిట్లు ధరించి మృతదేహాన్ని బయటకు తీసి విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. లక్ష్మణరావు మృతితో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. పోలీస్ సిబ్బందిని స్థానికులు అభినందించారు

# కోవిడ్ సేవల ప్రైవేట్ ఆసుపత్రులలో జె. సి. ఆకస్మిక తనిఖీ

తిరుపతి, ఏప్రిల్ 24 ( విభారె) కోవిడ్ సేవల ప్రైవేట్ ఆసుపత్రులలో ఆరోగ్య శ్రీ ధరల పట్టిక, సి సి కెమెరాల ఏర్పాటు, ప్రతి రెండు గంటలకు పేషెంట్ల బిల్లు వివరాలు ఆన్ లైన్ లో నమోదు, పేషెంట్లు వైద్య పరీక్షల వైటల్ అప్లోడ్ ఆలస్యం పై నోటీసులు ఇవ్వాల్సిందిగా ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ డా. బాలాంజనేయులు ను జె. సి. (అభివృద్ధి) మరియు జిల్లా ఆరోగ్యశ్రీ అడిషనల్ సి. ఇ. ఓ. వీరబ్రహ్మం ఐ. ఏ. ఎస్. ఆదేశించారు. శనివారం తిరుపతి లో మారుతి, సంకల్ప, రమాదేవి ఆసుపత్రులను జె. సి. (అభివృద్ధి) అకస్మికంగా తనిఖీ చేసి కోవిడ్ ప్రోటోకాల్ ప్రకారం అందుబాటులో లేనివారిటిని గుర్తించి నోటీసులు జారీ చేసి, మరో సారి తనిఖీల్లో సమస్యలు తలెత్తరాదని సూచించారు. లీలా మహల్ వద్ద గల శ్రీ మారుతి ఆసుపత్రి లో పర్యటించి ఆరోగ్యశ్రీ ధరల పట్టిక లేక పోవడంతో సంబంధిత డా. మారుతికృష్ణ తో మాట్లాడి ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వ అధికారులు పలు మార్లు తెలియజేశారని తెలిపారు. ఆసుపత్రిలో 75 బెడ్లు వున్నా 45 బెడ్లకు మాత్రమే ఆక్సిజన్ సౌకర్యం వుండడం తో 45 మంది కోవిడ్ పేషెంట్లు వున్నారని, ఆసుపత్రి వర్గాలు తెలుపగా మరో 30 పడకలకు కూడా వీలైనంత త్వరగా ఆక్సిజన్ ఏర్పాటుకు చూడాలని అన్నారు. జె. సి. స్వయంగా అడ్మిషన్ లో వున్న పేషెంట్లతో మాట్లాడగా వైద్య సేవలు, అందిస్తున్న ఆహారం పై సంతృప్తి వ్యక్తం చేశారు.సంకల్ప ఆసుపత్రి పర్యటన లో కోవిడ్ -19 ప్రైవేట్ ధరల పట్టిక ఏర్పాటు వుండడంతో ఆరోగ్యశ్రీ పేషెంట్ల ధరల పట్టిక కూడా ఏర్పాటు కావాలని సూచించారు. మొత్తం 120 బెడ్లకు గాను 120 పేషెంట్లు అడ్మిషన్ లో వున్నట్లు మేనేజర్ కవిత జె.సి. కి వివరించారు. అందుబాటులో పడకలు తెలియాలంటే ప్రతి 2 గంటలకు యాప్ లో అప్ డేట్ చేయాలని, పేషెంట్ వైటల్స్ అప్డేషన్ వంటివి హెల్త్ డెస్క్ మేనేజర్లు సమన్వయంతో మానిటర్ చేయాలని సూచించారు.

అనంతరం రమాదేవి ఆసుపత్రిలో సేవలపై డా. కిషోర్ తో ఆరా తీశారు. క్రిటికల్, నాన్ క్రిటికల్ కేసుల వైటల్ అప్ లోడ్ , అందుబాటులో బెడ్ల పరిస్థితిని ప్రతి 2 గంటలకు అప్ లోడ్ చేయాలని, ఆరోగ్యశ్రీ ఫీజుల పట్టిక ఏర్పాటు కావాలని తెలిపారు. ఆరోగ్య మిత్రలు, హెల్త్ డెస్క్ మేనేజర్లు యాజమాన్యాన్ని అప్రమత్తం చేసి, యాప్ లో దగ్గరుండి అప్ లోడ్ చేయాలని సూచించారు. ఆసుపత్రిలో 140 బెడ్లుకు గాను 130 మంది పేషంట్లు కోవిడ్ చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. గుర్తించిన లోపాలపై వెంటనే నోటీసులు జారీ చేయాలని జిల్లా అడిషనల్ సి. ఇ. ఓ. సంబంధిత అధికారులను ఆదేశించారు.

# కస్తూరిబా పాఠశాల లో కరోనా శాంపిల్స్ సేకరణ

తుగ్గలి( విభారె) : తుగ్గలి మండలం పరిధిలోని కస్తూరిబా పాఠశాల లో వైద్యాధికారులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి కరోనా శాంపిల్స్ ను సేకరించారు.శనివారం రోజున తుగ్గలి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కస్తూరిబా పాఠశాల లో చదువుకుంటున్న విద్యార్థులకు, సిబ్బంది కు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,కరోనా పరీక్షల కొరకు శాంపిల్స్ను సేకరించారు. కస్తూరిబా పాఠశాల యందు 123 మంది కు సంబంధించి కరోనా శాంపిల్స్ను సేకరించినట్టు మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వైరస్ రెండవ దశ వ్యాప్తి అధికంగా ఉందని,కనుక ప్రతి ఒక్కరు మాస్క్ మరియు శానిటైజర్ లను ఉపయోగిస్తూ భౌతిక దూరాన్ని తప్పకుండా పాటించాలని ఆయన తెలియజేశారు. ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఏర్పడితే సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలని ఆయన తెలియజేశారు.కరోనా నివారణ చర్యలను ప్రతి ఒక్కరు పాటిస్తూ జాగ్రత్తలు వహించాలని ఆయన విద్యార్థులకు,కస్తూరిబా పాఠశాల సిబ్బంది తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్.ఓ కవిత,వైద్య సిబ్బంది,బోధన సిబ్బంది,ఆశా కార్యకర్తలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు, సెక్యూరిటీ సిబ్బందికి నిత్యావసర సరుకుల పంపిణీ

నెల్లూరు ( విభారె) నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో శ్రీ భగవాన్ సత్య సాయి బాబా వారి 10వ ఆరాధన మహోత్సవ సందర్భంగా యిమ్మడిశెట్టి సూర్యప్రసాద్,కొప్పరపు మధుసూదన్, కొప్పరపు కృష్ణ వారి సహకారంతో గాదం శెట్టి సుధాకర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బంది కి మరియు సెక్యూరిటీ గార్డ్స్ కి నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నెల్లూరు గ్రామీణ నియోజవర్గ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో తమ ప్రాణాలకు తెగించి పని చేస్తున్నటువంటి వారికి ఇటువంటి సహాయ సహకారాలు అందిస్తున్న శ్రీ భగవాన్ సత్యసాయి బృందాన్ని దేవుడు ఆశీర్వదించాలని ఆకాంక్షించారు.కరోనాని దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ మాస్కులు ధరించి, సామాజిక దూరం పాటిస్తూ డాక్టర్లకు, పోలీసులకు, శానిటేషన్ సిబ్బంది కి పూర్తి సహకారం అందించాలని ప్రజలను కోరారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న కరోనా వ్యాక్సిన్ వేయించుకోవాలని పిలుపునిచ్చారు. తమ తమ కుటుంబాల సంక్షేమం దృష్ట్యా ప్రతి ఒక్కరూ సుశి శుభ్రత పాటిస్తూ, మాస్కులు ధరించి, భౌతిక దూరమా పాటించాలని సూచించారు. మానవ సేవే మాధవ సేవగా భావించి ప్రాణాపాయ స్థితిలో కూడా తమ సేవలు అందిస్తున్న శానిటేషన్ సిబ్బంది కి, హాస్పిటల్ సెక్యూరిటీ సిబ్బందికి ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది, వైద్యాధికారులు, సత్య సాయి సేవా బృందం, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి గౌతమ్ కరోనా నుంచి కోలుకోవాలని శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో పూజలు**

నెల్లూరు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఐ.టి. మరియు పరిశ్రమలశాఖా మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి కరోనా నుంచి త్వరగా కోలుకొవాలని నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేకపాటి గౌతమ్ రెడ్డి త్వరగా ఆరోగ్యం కుదుటపడి, సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజా సేవలో పాల్గొనాలని, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తరుపున మరియు నెల్లూరు రూరల్ ప్రజల తరపున అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయటం జరిగిందన్నారు.

# ముఖం ప్రకాశవంతం చేయడానికి మామిడి తొక్కలు బాగా ఉపయోగపడుతాయి..




మామిడి పండ్లను 'పండ్ల రాజు' అని ఎందుకు పిలుస్తారని మీరు ఎప్పుడైనా ఆలోచిస్తున్నారా? దీనికి కారణం మామిడి యొక్క పోషక విలువ. ఇది మీ రుచి మొగ్గలను ఉత్తేజపరచడమే కాదు, మీ చర్మాన్ని కూడా రక్షిస్తుంది. మామిడి అనేది చర్మానికి అద్భుతాలు చేసే పండు. వేసవికాలంలో ఇది చాలా సులభంగా లభిస్తుంది.అందం కోరుకునే ఎవరైనా మామిడి పండ్లను ఉపయోగించవచ్చు. మామిడి చర్మం ఆకృతిని మెరుగుపరుస్తుంది మరియు అందాన్ని పెంచుతుంది. ఈ వేసవి కాలంలో మీ చర్మానికి మృదుత్వం మరియు ప్రకాశాన్ని ఇవ్వడానికి ప్రయత్నించే కొన్ని మామిడి ఫేస్ ప్యాక్‌లు ఇక్కడ ఉన్నాయి.సహజ ప్రకాశం కోసంమామిడిలో బీటా కెరోటిన్ మరియు విటమిన్ ఎ ఉంటాయి. ఇది చర్మం సహజ ప్రకాశాన్ని పునరుద్ధరించడానికి సహాయపడుతుంది. ఈ ఫేస్ ప్యాక్ కోసం, మీకు ఒక టేబుల్ స్పూన్ మామిడి గుజ్జు, రెండు టీస్పూన్ల గోధుమ పిండి మరియు ఒక టీస్పూన్ తేనె అవసరం. మామిడి పేస్ట్ తయారు చేయడానికి అన్ని పదార్థాలను కలపండి మరియు ముఖం మీద రాయండి. 15 నిమిషాలు ఆరనివ్వండి, ఆపై మీ ముఖాన్ని నీటితో బాగా కడగాలి.చర్మంపై డెడ్ స్కిన్ తొలగిపోవడానికిచర్మం నుండి చనిపోయిన కణాలను తొలగించడానికి ఇది సహాయపడటం వలన యెముక పొలుసు ఊడిపోవడం చాలా అవసరం. ఇందుకోసం వేసవిలో మామిడి కుంచెతో శుభ్రం చేయుట మంచిది. యెముక పొలుసు ఊడిపోవడం కోసం ఫేస్ ప్యాక్ తయారు చేయడానికి మీకు ఒక టేబుల్ స్పూన్ మామిడి గుజ్జు, ఒక టీస్పూన్ తేనె, ఒక టేబుల్ స్పూన్ బియ్యం పిండి మరియు ఒక టేబుల్ స్పూన్ పాలు అవసరం. ఈ పదార్థాలను బాగా కలపండి మరియు ముఖం మీద వర్తించండి. 10 నిమిషాలు ఆరనివ్వండి, తరువాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. మీ చర్మం తక్షణమే మృదువుగా ఉంటుంది.సన్ టాన్ తొగించడానికిమామిడితో యాంటీ టాన్ ఫేస్ ప్యాక్ చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఇది చర్మానికి అద్భుతాలు చేస్తుంది. ఒక టేబుల్ స్పూన్ మామిడి గుజ్జు, రెండు టేబుల్ స్పూన్ల వేరుశెనగ పిండి, రెండు టీస్పూన్ల బాదం పొడి మరియు ఒక టీస్పూన్ తేనె తీసుకోండి. చిక్కటి పేస్ట్ తయారు చేసి ముఖం మరియు ఎండ ఉన్న ప్రదేశాలలో రాయండి. 15 నిమిషాల తరువాత, చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. ఉత్తమ ఫలితాల కోసం వారానికి మూడు లేదా నాలుగు సార్లు చేయండి.మృదువైన చర్మం కోసంమీరు ఓట్స్, మామిడి మరియు బాదంపప్పులతో ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. ఇది చర్మానికి సేంద్రీయ స్క్రబ్బర్‌గా పనిచేస్తుంది. ఇందుకోసం మీకు రెండు టేబుల్‌స్పూన్ల మామిడి గుజ్జు, ఒక టేబుల్‌స్పూన్ వోట్మీల్, రెండు టీస్పూన్ల పాలు, మూడు నుంచి బాదం అవసరం. ఇవన్నీ కలపండి మరియు ఈ ఫేస్ ప్యాక్ ను మీ ముఖం మీద పూయండి. 15 నిమిషాల తరువాత, దానిని శుభ్రం చేసి, ఆపై మీ ముఖాన్ని సాదా నీటితో శుభ్రం చేసుకోండి.మొటిమలను తొలగించడానికిపెరుగు మరియు తేనెతో మామిడి గుజ్జు వేయడం జిడ్డుగల చర్మానికి మంచిది. ముఖం నుండి అదనపు నూనెను తొలగించడం ద్వారా పిగ్మెంటేషన్ మరియు మొటిమలతో పోరాడటానికి ఇది సహాయపడుతుంది. ఈ ఫేస్ ప్యాక్ చేయడానికి, మామిడి గుజ్జును వేరు చేసి, రెండు టేబుల్ స్పూన్ల పెరుగు మరియు రెండు టీస్పూన్ల తేనె జోడించండి. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత శుభ్రం చేసుకోవాలి.మామిడి – ముల్తానీ మిట్టి ఫేస్ ప్యాక్‌జిమ్ లేదా డైట్ లేకుండా బరువు తగ్గే మార్గం!4 వారాల్లో కొవ్వు కరిగించండి.మీకు 1 పండిన మామిడి, 1 టేబుల్ స్పూన్ పెరుగు మరియు 3 టేబుల్ స్పూన్లు ముల్తానీ మట్టి అవసరం. మామిడి పండ్లను బాగా కొట్టండి. ముల్తానీ మట్టి, పెరుగు వేసి బాగా కలపాలి. మీ ముఖాన్ని బాగా కడిగిన తరువాత, ఈ మిశ్రమాన్ని మీ ముఖం మీద రాయండి. 20 నిమిషాలు ఆరబెట్టడానికి వదిలి, తరువాత శుభ్రం చేసుకోండి. మామిడి చర్మాన్ని మృదువుగా చేస్తుంది మరియు ముల్తాని మిట్టి చర్మం నుండి ధూళి మరియు నూనెను తొలగిస్తుంది. ఇది మీ చర్మాన్ని మెరుస్తుంది.మామిడి – అవోకాడో ఫేస్ ప్యాక్2 పండిన మామిడిపండ్లు మరియు 2 టేబుల్ స్పూన్లు పిండిచేసిన అవోకాడోలో తేనె వేసి బాగా కలపాలి. దీన్ని మీ ముఖం మరియు మెడపై పూయండి మరియు ఎండబెట్టిన తర్వాత శుభ్రం చేసుకోండి. ఈ ముసుగు మీ చర్మాన్ని హైడ్రేట్ మరియు మృదువుగా ఉంచడానికి సహాయపడుతుంది. ముఖం మీద మొటిమలు మరియు మచ్చలను వదిలించుకోవడానికి తేనె సహాయపడుతుంది. మామిడి మరియు అవోకాడో కూడా చర్మంలో మూసిన రంధ్రాలను తెరవడానికి సహాయపడతాయి.

## రాజస్థాన్ జట్టులో కీలక మార్పులు..?

వరుస ఓటములతో డీలా పడిన రాజస్థాన్ రాయల్స్ బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేసే అవకాశం ఉంది. ఓపెనర్ మనన్ వోహ్రా దారుణ ప్రదర్శనతో నిరాశపరుస్తున్నాడు. ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో కేవలం 42 పరుగులే చేశాడు. దీంతో అతని స్థానంలో ప్రతిభావంతుడైన యువ ఆటగాడు యశస్వి జైశ్వాల్‌ను తుది జట్టులోకి తీసుకోనున్నట్లు తెలిసింది. జోస్ బట్లర్ రెండు మ్యాచ్‌ల్లో మెరుగైన ప్రదర్శన చేసినా మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. బట్లర్, వోహ్రా ఓపెనింగ్ జోడీ విఫలమవడంతో ప్రత్యామ్నాయాలపై టీమ్ మేనేజ్‌మెంట్ ఆలోచిస్తోంది.బట్లర్‌తో శాంసన్‌ను ఓపెనర్‌గా పంపితే ఎలా ఉంటుందనేదానిపైనా జట్టు యాజమాన్యం చర్చించినట్లు సమాచారం. మరోవైపు కెప్టెన్ సంజూ శాంసన్ ఒక మ్యాచ్‌లో మినహా తర్వాత ఆడిన అన్ని మ్యాచ్‌ల్లో ఘోర బ్యాటింగ్ వైఫల్యం ఆందోళనకు గురిచేస్తోంది. సమిష్టిగా రాణించి తిరిగి గెలుపు బాట పట్టాలని ఫ్రాంచైజీ ఆశిస్తోంది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో రాజస్థాన్ శనివారం రాత్రి తలపడనుంది. సీజన్‌లో ఇప్పటి వరకు ఇరుజట్లు చెరో నాలుగు మ్యాచ్‌లు ఆడగా కేవలం ఒకటి మాత్రమే గెలిచి పాయింట్ల పట్టికలో చివరి రెండు స్థానాల్లో ఉన్నాయి.

# చిరుతో కంటే ముందు మరో 'రంగస్థలం' చేస్తాడట!



ట్యాలెంటెడ్ డైరెక్టర్ సుకుమార్ ప్రస్తుతం అల్లు అర్జున్ తో 'పుష్ప' సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. పుష్ప సినిమా తర్వాత సుకుమార్ సినిమా ఇప్పటికే ఖరారు అయ్యింది. విజయ్ దేవరకొండ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో సినిమా రూపొందబోతుంది. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చింది. ఇక సుకుమార్ ఆ తర్వాత మెగాస్టార్ చిరంజీవితో ఒక సినిమా చేస్తాడనే వార్తలు వచ్చాయి. కథ విషయంలో కూడా చర్చలు జరిగాయంటూ ఆ మధ్య ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందింది. విజయ్ దేవరకొండ తో సినిమా పూర్తి అయిన వెంటనే చిరంజీవితో సుకుమార్ సినిమా మొదలు పెట్టడం ఖాయం గా మీడియా వర్గాల్లో కూడా టాక్ వినిపించింది. కాని తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం చిరంజీవితో కంటే ముందు చరణ్ తో సుకుమార్ మూవీ ఉంటుందని అంటున్నారు.రామ్ చరణ్ మరియు సుకుమార్ ల కాంబోలో ఇప్పటికే 'రంగస్థలం' సినిమా వచ్చింది. ఇండస్ట్రీ హిట్ గా నిలిచిన ఆ సినిమా ఇప్పటికి ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేస్తూనే ఉంది. రంగస్థలం తర్వాత సుకుమార్ చేస్తునన పుష్ప సినిమా పై కూడా అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. ఇది కూడా ఖచ్చితంగా ఇండస్ట్రీ హిట్ గా నిలుస్తుందనే నమ్మకంను వ్యక్తం చేస్తున్నారు. ఇక విజయ్ దేవరకొండతో చేయబోతున్న సినిమా ఎలా ఉంటుంది అనేది చూడాలి. రంగస్థలం తర్వాత అనుకోకుండా గ్యాప్ వచ్చిన కారణంగా సుకుమార్ తదుపరి సినిమాలకు గ్యాప్ రాకుండా ప్లాన్ చేసుకుంటున్నట్లుగా తెలుస్తోంది.ప్రస్తుతం రామ్ చరణ్ ఆర్ ఆర్ ఆర్ సినిమా షూటింగ్ లో ఉన్నాడు. ఆ సినిమా తర్వాత శంకర్ దర్శకత్వంలో సినిమాను చేయబోతున్న విషయం తెల్సిందే. జులై నుండి శంకర్ దర్శకత్వంలో సినిమా పట్టాలెక్కబోతుంది. ఆ సినిమా వచ్చే ఏడాది చివరి వరకు పూర్తి అయ్యేలా ప్లాన్ చేస్తున్నారని సమాచారం. విజయ్ దేవరకొండతో సినిమాను వచ్చే ఏడాది చివరి వరకు పూర్తి చేసి ఆ వెంటనే చరణ్ తో సుకుమార్ మరో రంగస్థలంను మొదలు పెట్టే అవకాశం ఉంది. మరి చిరంజీవితో సుకుమార్ ఎప్పుడు సినిమా చేస్తాడు అనేది చూడాలి. సుక్కు.. చరణ్ ల కాంబో మూవీ పై అధికారికంగా క్లారిటీ రావాల్సి ఉంది.

# దర్శకధీరుడు వెనక్కిళితే రేసులో తిరకాసే

సూపర్ స్టార్ మహేష్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను ప్లాన్ చేస్తూ కెరీర్ పరంగా క్షణం తీరిక లేకుండా ఉన్నారు. ప్రస్తుతం పరశురామ్ దర్శకత్వంలో సర్కార్ వారి పాట తెరకెక్కుతోంది. సెకండ్ వేవ్ వల్ల కొద్దిరోజుల పాటు వాయిదా వేసిన సంగతి తెలిసిందే. ఈ సినిమా తర్వాత కచ్చితంగా ఎస్.ఎస్.రాజమౌళితో సినిమా చేయాల్సి ఉంది. రాజమౌళికి మహేష్ ఎప్పుడో గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చారు. ఆర్.ఆర్.ఆర్ చిత్రీకరణను పూర్తి చేస్తున్న రాజమౌళి తదుపరి మహేష్ తో సినిమా కోసం పని చేస్తారన్న టాక్ కూడా బలంగా ఉంది.అయితే ఈలోగానే మహేష్ మరో రెండు సినిమాల్ని పూర్తి చేసేందుకు ప్రణాళికల్ని సిద్ధం చేస్తున్నారన్న కథనాలు ప్రస్తుతం వేడెక్కిస్తున్నాయి. మహేష్ ఇప్పటికే త్రివిక్రమ్ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. అతడు స్క్రిప్టును వందశాతం సిద్ధం చేసి మహేష్ తో సెట్స్ కెళ్లాల్సి ఉంటుంది. అయితే ఈ సినిమాని ఎట్టి పరిస్థితిలో 2021 ఎండ్ నాటికి పూర్తి చేయాల్సి ఉంది.ఈలోగానే ఆకాశం నీ హద్దురా- గురు చిత్రాల దర్శకురాలు సుధా కొంగరతో మరో సినిమా చేస్తారన్న కథనాలు తాజాగా తెరపైకి వచ్చాయి. సుధా ఇప్పటికే బౌండ్ స్క్రిప్ట్ ని సిద్ధం చేసి మహేష్ కోసం రెడీగా ఉన్నారట. త్రివిక్రమ్ సినిమాతో పాటు సైమల్టేనియస్ గా ఈ సినిమాని కూడా వేగంగా పూర్తి చేసి తదుపరి రాజమౌళితో సెట్స్ కెళ్లే ప్లాన్ లో మహేష్ ఉన్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఇవేవీ మహేష్ కాంపౌండ్ నుంచి అధికారికంగా కన్ఫామ్ కాలేదు.అయినా మహేష్ ఇలా ఇతర సినిమాల కోసం రాజమౌళిని వెనక్కి నెట్టాల్సిన అవసరం ఏం ఉంది? అంటే.. రెండేళ్ల పాటు జక్కన్నతోనే మహేష్ లాక్ అవ్వాల్సి ఉంటుందట. అది భారీ పాన్ ఇండియా సినిమా కాబట్టి బల్క్ గా కాల్షీట్లు అవసరం. అయితే దర్శకధీరుడిని వెనక్కి నెట్టడం ద్వారా మహేష్ పాన్ ఇండియా రేసులో వెనక్కి వెళ్లినట్టే. ఓవైపు ప్రభాస్.. మరో వైపు చరణ్- తారక్ -బన్ని ఈ రేసులో వడి వడిగా అడుగులు వేస్తూ ముందుకెళుతున్నారు. ఇలాంటప్పుడు రాజమౌళిని పక్కన పెట్టి ఇతర సినిమాలు చేసయడం సరైనదేనా? అన్నది మహేష్ ఆలోచించుకోవాలి. ఒకసారి రాజమౌళితో సినిమా చేశాక.. ఆ తర్వాత అతడికి పాన్ ఇండియా స్టార్ డమ్ ఆపాదించబడుతుంది. తర్వాత వచ్చేవన్నీ పాన్ ఇండియా కేటగిరీనే. అలా కాకుండా మహేష్ ఆలోచన ఎలా ఉంది? అన్నది వేచి చూడాలి.




# విపత్కర పరిస్థితుల్లో సెలబ్రిటీల విహార యాత్రలు.. బికినీ షోలు నా..?



దేశవ్యాప్తంగా మళ్ళీ కరోనా మహమ్మారి విజృంభిస్తోంది. రోజురోజుకీ కోవిడ్ కేసుల సంఖ్య విపరీతంగా పెరుగడంతో పాటుగా మరణాలు కూడా సంభవిస్తున్నాయి. సినీ ప్రముఖులు సైతం మహమ్మారి బారిన పడి చికిత్స తీసుకుంటున్నారు. మరోవైపు ఆక్సిజన్ సిలిండర్ల కొరత కారణంగా సకాలంలో ఆక్సిజన్ అందక అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో దేశ ప్రజలు ఉన్నప్పుడు కొందరు సెలబ్రిటీలు బాధ్యతగా వ్యవహరించకుండా.. విహార యాత్రలకు వెళ్లి ఎంజాయ్ చేయడం.. బికినీ ఫోజులు పోస్ట్ చేయడంపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోల్స్ చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో హీరోయిన్ శృతిహాసన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ అంశంపై స్పందించారు. అందరూ విహారయాత్రలకు వెళ్లి హాలిడే ని ఆస్వాదించవచ్చు.. కానీ ఇలాంటి విపత్కర సమయంలో అది సమంజసం కాదని శృతి అభిప్రాయ పడుతోంది. కరోనాతో పోరాడుతున్న వారికి ఇది చాలా కఠినమైన సమయమని.. ప్రజల మనోభావాలను గుర్తించి వాళ్లు కష్టాల్లో ఉన్నప్పుడు హాలిడేస్ కు వెళ్లడం కరెక్ట్ కాదని శ్రుతి హసన్ అలాంటి వారిపై సున్నితంగా కామెంట్స్ చేసింది. తన వంతుగా ప్రజలకు ఉపయోగపడే సమాచారాన్ని షేర్ చేయడానికి ఎప్పుడూ రెడీగా ఉంటానని శృతి ప్రకటించింది. ప్రముఖ రచయిత శోభా దే – బాలీవుడ్ ప్రచారకర్త రోహిణి అయ్యర్ వంటి వారు కూడా సెలబ్రిటీల హోలిడేస్ పై ఇలాంటి అభిప్రాయమే వ్యక్తం చేశారు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**